కర్నూలు | నంద్యాల
వార్త
2 జనవరి , 2025 గురువారం పేజీలు 4

# వీరభద్రస్వామికి.. విశేష పూజలు



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి01, ప్రభాతవార్త**

లోక కల్యాణం కొసం శ్రీశైలందేవస్థానంలో బుధువారం నాడు సాయంకాలం ఆలయ ప్రాంగణంలోని వీరభద్ర స్వామివారికి(జ్వాలావీరభద్రస్వామివారికి)విశేష పూజలను నిర్వహించబడ్డాయి.ఆలయ ప్రాంగణంలో మల్లికార్జున స్వామివారి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోరవీరభద్రమూర్తి అని పేరు కూడా ఉంది.స్వామివారికి ప్రక్కనే దక్షప్రజాపతి కనిపిస్తాడు.ఈ స్వామిని పరివార ఆలయాలలో భాగంగా ప్రతినిత్యం పూజించడం జరుగుతోంది.కాగా ప్రతి బుదువారం ప్రదోషకాలంలో విశేష అభిషేకం కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తోంది.ఈ పూజవలన లోకశాంతి, దుర్భిక్షనివారణ,భక్తుల అనుకున్న కోరికలు నెరవేరుతాయి. ముఖ్యంగా క్షేత్ర అభివృద్ది జరుగుతుంది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,పలురకాల ఫలోదకాలతోనూ,గంధోదకం,భస్మోదకం,పుష్పోదకం,బిలొ్వదకం,హరిద్రోదకంతోనూ మరియు మల్లికాగుండంలోని శుద్ధజలంతో విశేష అభిషేకం నిర్వహించడం జరుగుతుంది.ఈ అబిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

# గుంతలమయం అయిన రహదారి..!

**- పట్టించుకోని అధికారులు**

**రుద్రవరం, జనవరి 1, ప్రభాతవార్తః**

మండలంలోని చిన్నకంబలూరు మెట్ట నుంచి శిరివెళ్ల వెళ్ల ప్రధాన రహదారి గుంతలమయం అయి ప్రయాణికులు నానా అవస్థలు ఇబ్బందులు పడుతున్నప్పటికి సంబంధిత అధికారులు కన్నెతి చూడడం లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రామచంద్రుడు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ శిరివెళ్ళ నుండి రుద్రవరం వచ్చేప్రయాణికులు వ్యవసాయదారులు వాహనదారులు విద్యార్థులు ప్రభుత్వ అధికారులు నిత్యం ఆ దారిలో వస్తు వెళ్తు ఎన్నో అవస్థలు పడాల్సి దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారులకు నిధులను కేటాయిస్తున్నప్పటికి ఈరస్తాను బాగు చేసేందుకు ఏ ఒక్కరు ముందుకు రావడం లేదన్నారు. ప్రజల ఇబ్బందులను గుర్తించి ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు చిన్నకంబలూరు మెట్ట నుండి శిరివెళ్లకు వెళ్లె రహదారిని వేయాలని ఆయన కోరారు.



# రైతుల కంట.. కన్నీరు..!

- దారుణంగా పడిపోయిన టమోట ధరలు
- 28 కిలోల టమోట.. వంద రూపాయలు
- రోడ్డున పారేసిన టమోట రైతులు





**టమోట లేని వంటలు పూర్తి కావన్నది జగమెరిగిన సత్యం. ఒక్కసారి టమోట ధరలు ఆకాశానికి చేరితే మరోసారి పాతాళానికి చేరుతున్నాయి. నిలకడ లేని టమోట ధరల వల్ల నష్టపోతున్న అన్నదాతల మీపు విమానం టమో(త)ట) మోగిస్తోంది. గత నెలరోజుల క్రితం కిలో వంద రూపాయలు పలికిన టమోట ధరలు నేడు 28 కిలోల బాక్స్ వంద రూపాయలకు చేరడంతో రైతులు నష్టాల ఊబిలో కూరుకుని పోతున్నాయి. నాడు సిరులు కురిపించిన టమోట నేడు కన్నీరు కురిపిస్తున్నది.**

**ప్యాపిలి జనవరి1 ప్రబాతవార్త:**

30 కిలోలు ఉన్న టమోట బాక్స్ కేవలం రూ80ల నుండి వందలోపు ధర పలకడం వల్ల రైతులు మార్కెట్‌కు తీసుకుని వచ్చిన టమోట పండ్లను రోడ్డున పడేసి వెళ్ళిపోతున్నారు. ప్యాపిలి మండలంలోని హుసేనాపురం, కలచట్ల, జలదుర్గం, చంద్రపల్లె, ఎన్.రంగాపురం, చిన్నపూజర్ల, పిఆర్.పల్లె, మెట్టుపల్లె, ఏనుగమర్రి, వెంగళాంపల్లె గ్రామాలతో పాటు అనేక గ్రామాలలో రైతులు టమోటను సాగు చేస్తున్నారు. మండలంలో వందలాది ఎకరాలలో టమోటను అన్నదాతలు పండిస్తున్నారు. చేతికి వచ్చిన టమోటకు గిట్టుబాటు ధర లేక మార్కెట్ తరలించే టమోటకు రవాణా చార్జీలు కూడ రాక కర్షకులు దీనంగా దిక్కులు చూస్తున్న దుస్థితి ఏర్పడింది. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని ప్యాపిలి మార్కెట్‌లో గురువారం కిలో టమోట 40 పైసల ధర పలకడం వల్ల రైతులు వ్యాపారులకు అమ్మలేక చేసేదేమి లేక దిక్కులు చూస్తున్నారు. 30 కిలోలు ఉన్న టమోట పండ్ల బాక్స్ ధర వంద రూపాయల లోపు పలకడం వల్ల రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. పైసలు లేని సమయంలో కూడ టమోట ధరలకు పైసలకు పరిమితంగా కావడం దారుణం. ఇరవై రోజుల క్రితం టమోట ధరలు ఆకాశానికి చేరి సిరులు కురిపించి రైతులను మురిపించిన టమోట నేడు రైతుల కంట కన్నీరును మిగిల్చింది. టమోట పంటను సాగు చేసి చేతికి వచ్చిన టమోటను మార్కెట్‌కు తరలించడానికి అయిన ఖర్చులు రాకపోవడం తో మనస్థాపం చెందిన అన్నదాతలు టమోటలను రోడ్డుపై పారవేసి నిరాశతో వెనుదిరిగి వెళ్ళిపోయారు. ప్రపంచానికి అన్నదాతగా నిలిచిన రైతుల పరిస్దితి ముందు నుయ్యి వెనక నుయ్యి సంకటస్థితిలోకి టమోట ధరలు నెట్టేశాయి. అప్పులు చేసి టమోటను సాగు చేస్తే ఆదాయం మాట అటుంచి అప్పుల భారం తప్పడం లేదని అన్నదాతలు వాపోతున్నారు. టమోట సాగు చేసే రైతన్నలు నష్టపోతుంటే దళారులకు మాత్రం టమోట కాసులను కురిపిస్తోంది. టమోట నిల్వ ప్యాక్టరీని ఏర్పాటు చేస్తే కనీస ధరలు లేని సమయంలో నిల్వ చేసుకుని గిట్టుబాటు ధరలకు అమ్ముకునే అవకాశాలు ఉంటాయని రైతులు తెలిపారు. ఎన్నికల సమయంలో పత్తికొండలో టమోట జ్యూస్ ప్యాక్టరీ, ప్యాపిలి టమోట నిల్వ కోసం శీతల గిడ్డంగిలను ఏర్పాటు చేస్తామని నాయకులు ఊక దంపుడు ఉపన్యాసాలు చేయడం ఎన్నికల తరువాత తమకేమి పట్టనట్లు వ్యవహారించడం నేతలకు పరిపాటిగా మారిందని చెప్పవచ్చు. ప్యాపిలి మార్కెట్‌లో టమోట నిల్వ చేసే సౌకర్యాన్ని కల్పించాలని రైతులు కోరారు. ఏది ఏమైనప్పటికి వ్యవసాయ సాగు రైతులను కష్టాల కోలిమిలోకి టమోట ధరలు నెడుతున్నాయని చెప్పవచ్చు. ధరలు లేక నష్టపోయిన టమోట రైతులను ప్రభుత్వాలు ఆదుకోవాలని ప్రజలు కోరారు.

# తగ్గుతున్న కృష్ణాజలాలు.. బయటపడుతున్న గర్భాలయ శిఖరం



**కొత్తపల్లె, జనవరి 1, ప్రభాతవార్తః**

మండలంలోని సప్తనదుల సంగమేశ్వరంలో కృష్ణాజలాలు తగ్గుముఖం పడుతున్నాయి. బుధవారం శ్రీశైలం జలాశయం నీటి మట్టం 861 అడుగులకు చేరుకుంది. దాంతో ఆలయ శిఖర పైభాగం 4 అడుగుల మేర బయటపడింది. దీంతో నీటిలో కనబడుతున్న ఆలయ శిఖరం సందర్శకులను కనువిందు చేస్తోంది.

# నకిలీ వెబ్‌సైట్లను నమ్మి మోసపోవదు

**: ఈఓ శ్రీనివాసరావు**

**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి01, ప్రభాతవార్త**



శ్రీశైలం మల్లన్న దర్శనార్థం వచ్చే భక్తులు శ్రీశైలదేవస్థానం మరియు దేవదాయశాఖా వెబ్‌సైట్ కాకుండా భక్తులు ఇతర నకిలీ వెబ్‌సైట్లను నమ్మి మోసపోవద్దని శ్రీశైలందేవస్థానం ఈఓ యం. శ్రీనివాసరావు తెలిపారు. శ్రీశైలంలో దేవస్థానంలో వసతి ఆన్‌లైన్‌లో రిజర్వ చేసుకునేందుకు మరియు అన్ని అర్జిత సేవా టికెట్ల,శ్రీసావమివార్ల స్పర్శదర్శనం, అతిశీఘ్రదర్శనం మొదలైన అన్ని టికెట్లను ఆన్‌లైన్‌లో పొందేందుకు భక్తులు దేవస్థానం అధికార వెబ్‌సైట్ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. శ్రీశైలదేవస్థానం.ఓర్‌జి లేదా దేవదాయశాఖ డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఏపి టెంపుల్స్. ఏపి.గోవి.ఇన్ లను ఉపయేగించుకోవాలని వారు కోరారు. ఇతర వివరములకు దేవస్థానం సమాచార కేంద్ర ఫోన్ నంబర్లు 8333901351/52/53/లను సంప్రదించాలని తెలిపారు.

# రహదారి నిర్మాణ పనులకు భూమిపూజ



**శ్రీశైలంప్రాజెక్టు, జనవరి01, ప్రభాతవార్త**

ప్రధానాలయానికి ఎదురుగాగల రహదారి పనులను బుదువారంనాడు శ్రీశైలందేవస్థానం ఈఓ యం.శ్రీనివాసరావు సంప్రదాయబద్ధంగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు,ఉగాది మహోత్సవాలలో జరిగే రథోత్సవాన్ని భక్తులు తిలకించేందుకు వీలుగా 60 అడుగుల వీస్తీర్ణంతో పనులు చేయడం జరుగుతోంది.అదే విధంగా నిర్మాణ పనుల పూర్తిఅయిన వెంటనే రహాదారికి ఇరువైపులా సుందరీకరణ పనులు కూడా చేయడం జరుగుతోంది.ఈ కార్యక్రమంలో శ్రీస్వామివారి ఆలయ ప్రధానార్చకులు హెచ్. వీరయ్యస్వామి, ఈఈ ఎం.నరసింహరెడ్డి,ఇంచార్జ్ డిఈఈ పి.చంద్రశేఖరశాస్త్రి,సహయ ఇంజనీరు సీతారమేష్ తదితరులు పాల్గోన్నారు.

# జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీపై అవగాహన



**నంద్యాల, జనవరి 1,ప్రబాతవార్తప్రతినిధి**

జనన మరణ ధ్రువీకరణ పత్రాల జారీకి సంబంధించి ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించేందుకు ముఖ్య కూడలి ప్రదేశాలు ప్రధాన కార్యాలయాల్లో ప్రదర్శించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి వైద్యాధికారులు మున్సిపల్ కమిషనర్లు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ జనుల మరణ పత్రాల జారీపై ఇంటర్ డిపార్ట్మెంట్ కమిటీ సమావేశం నిర్వహించారు. నంద్యాల ఆర్డీవో విశ్వనాథ్ డీఎంహెచ్వో డాక్టర్ వెంకటరమణ డి సి హెచ్ ఎస్ ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ జిలాని మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి స్టాటిస్టికల్ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈసందర్బముగా కలెక్టరు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన తర్వాత 21రోజుల వ్యవదిలోపు డెలివరి అయిన అసుపత్రిలోనే మెడికల్ అఫీసరు నుండి పుట్టిన తేది ద్రవీకరణ పత్రాన్ని పొందవచ్చుని అంవాన్ని ప్రజలందరికి తెలిసేలా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.ముందుగా తల్లిపేరును రిజష్టరులో నమోదు చేయించుకుని సంవత్సరములోగా పుట్టిన సర్టిఫికెట్టు సంబందిత అసుపత్రి నుండి పొందే అవకాశాన్ని కూడా ప్రజలందరికి తెలిసేలా విస్తృత ప్రచారము చేయాలన్నారు. డివిజన్ మండల స్థాయిలో సమావేషాలు నిర్వహించి జనన మరణ రిజస్టేషన్ దృవీకరణ పత్రాల జారీపై పూర్తి స్థాయి అవగాహన కల్పించాలనా న్నరు. జనన మరణ రికార్డులు స ంబందిత కార్యాలయాల్లో ఉండడముతో పసాటు సచివాలయాల్లో కూడా అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.ఎక్కడైతే మరణిస్తారో అయా ప్రదేశం నుండే మరణ దృవీకరణ పత్రాన్ని పొందాల్సి ఉంటుందని కలెక్టరు తెలిపారు. మరణాల నమోదు రజిస్టేషన కూడా స్వశానవాటిల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. జనన మరణ దృవీకరణ పత్రాల జారీలో జాప్యం చేయకుండా నిర్ణత వ్యవదిలోగా జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు అదేశాలు జారీ చేశారు

# తెదేపా నాయకులు,కార్యకర్తలకు ఎల్లప్పుడు వెన్నంటే ఉంటాం..!

**- నాయకులు,కార్యకర్తల మధ్య ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**
**- ఆలూరు తెదేపా ఇంచార్జ్ వీరభద్రగౌడ్**



**ఆలూరు, జనవరి 1,ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని తెదేపా నాయకులు,కార్యకర్తలకు ఎల్లప్పుడు వెన్నంటే ఉంటామని ఆలూరు తెదేపా ఇంచార్జ వీరభద్రగౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్దసంఖ్యలో తరలివచ్చిన తెదేపా నాయకులు, కార్యకర్తల మధ్య నూతన సంవత్సర వేడుకల కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా వీరభద్రగౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్,విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ల నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ది వైపు అడుగులు వేస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్‌సిక్స్ పథకాల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారన్నారు. ఆలూరు నియోజకవర్గంలోని ప్రజలందరు ఈ ఏడాది సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వర్షాలు బాగా కురిసి పంటలు పండి రైతన్నలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. అంతకుముందు తెదేపా నాయకులు,కార్యకర్తలు పట్టణంలో బస్టాండ్ నుండి పార్టీ కార్యాలయానికి భారీ ఊరేగింపుతో చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్రగౌడ్ తనయుడు తెదేపా యువ నాయకుడు గిరిమల్లేష్‌గౌడ్, మండల కన్వినర్ అశోక్ యాదవ్,నాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ఫలించిన పోలీసుల ముందస్తు చర్యలు ..

**: ప్రశాంతంగా నూతన సంవత్సర వేడుకలు**

**నందికొట్కూరుటౌన్, జనవరి 1, ప్రభాతవార్త :**

2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2025 సంవత్సరానికి స్వాగతం పలికే నూతన సంవత్సర వేడుకలు నందికొట్కూరు నియోజకవర్గంలో చాలా ప్రశాంత వాతావరణంలో జరిగాయి. పోలీసు ఉన్నతాధికారుల అదేశాలతో పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలు ఎంతో ఫలితాన్నిచ్చాయని చెప్పవచ్చు. అత్మకూరు డిఎస్‌పి రామాంజినాయక్ సూచనలతో నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డిలతో పాటు అన్ని స్టేషన్ల ఎస్ఐలు, సిబ్బంది మూడు రోజుల క్రితం నుంచే నూతన సంవత్సర వేడుకల నిర్వహణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. వేడుకలు నిర్వహించడం తప్పు కాదని, అయితే హద్దు మీరకుండా వేడుకలు నిర్వహించుకుంటే మంచిదంటూ పోలీసులు చేసిన ప్రచారం ప్రజల్లోకి వెళ్లింది. గతంలో మద్యం సేవించి మీతిమీరిన వేగంతో వాహనాలు నడపడం, కింద పడడం, కాళ్లు చేతులు విరగొట్టుకోవడం లాంటి సంఘటనలు చాలానే ఉన్నాయి. వాహనాల సంగతి అలా ఉంచితే యువత కొన్ని చోట్ల పలు కారణాల వల్ల ఘర్షణలకు పాల్పడిన సంఘటనలు ఉండేవి. అయితే ఈ సంవత్సరం సీఐలు దగ్గర ఉండి పర్యవేక్షణ చేయడంతో సర్కిల్ పరిధిలో ఏ ఒక్క అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోలేదు. కొందరు యువత ఇటీవల నిర్మాణం పూర్తి అయిన హైవే రహదారిపై అర్ధరాత్రి బైక్ రేస్ నిర్వహించాలని పక్కాగా ప్లాన్ వేసినట్లు సమాచారం ఉన్నా పోలీసుల నిఘా నిరంతరం కొనసాగించడంతో రేస్ ప్రయత్నాలు విరమించుకున్నట్లు తెలిసింది. ఏదేమైనా నందికొట్కూరు నియోజకవర్గంలో ఒక్క చిన్న సంఘటన కూడా జరుగకుండా నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకున్న పోలీసు యంత్రాంగాన్ని ప్రజలు అభినందిస్తున్నారు.

# నిరాడంబరంగా నూతన సంవత్సర వేడుకలు




**కర్నూలు హాస్పిటల్, జనవరి 1, ప్రభాతవార్తః**

సరికొత్త ఆనందాలతో అందరి జీవితాలు వెలిగిపోవాలని కోరుకుంటూ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి ఆధ్వర్యంలో నూతన సంవత స్ర వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నంద్యాల నాగేంద్ర, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నాగేశ్వర్‌రావు యాదవ్, లీగల్‌సెల్ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జిల్లాలోని వివిధ నియోజకవర్గాల పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత స్ర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా తిక్కారెడ్డి మాట్లాడుతూ 2024కు వీడ్కోలు పలుకుతూ 2025లో విచ్చేయడం శుభపరిణామని ప్రపంచవ్యాప్తంగా ఆంగ్ల నామ నూతన సంవత స్ర వేడుకలు జరుపుకోవడం అందులో భాగంగా జిల్లాలో ప్రజలు అధికారులు, నాయకులు కార్యకర్తల మధ్య నూతన సంవత స్ర వేడుకులు జరుపుకోవడం సంతృప్తి నిచ్చిందన్నారు. ఈసందర్భంగా ప్రభుత్వం అందిస్తున్నటువంటి అన్ని సంక్షేమ పథకాలను అర్హులైనటువంటి సెంట్రల్ నియోజకవర్గ ప్రజలకు అందిస్తానని ఈనియోజకవర్గ అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నుండి విజయవాడ నగరపాలక సంస్థ నుండి నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు.

# జిల్లా అబివృద్ధికి కలిసి కట్టుగా శ్రమిద్దాం-యంపి

**నంద్యాల, జనవరి 1,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల జిల్లా అబివృద్ధి కోసం ఇద్దరము కలిసి కట్టుగా శ్రమిద్దామని యంపి బైరెడ్డి శబరి అన్నారు. బుదవారము రాష్ట్ర న్యాయ , ముస్లీంమైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్‌ను కలిసి నూతన సంవత్సర శుబాకాంక్షలు యంపి బైరెడ్డి శబరి తెలిపారు అనంతరనము ఇద్దరు గంట పాటు జిల్లా అబివృద్దిపై సమీక్షించారు. ఈ సందర్భముగా అమె మంత్రితో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దద్వారా అదిక నిదులు మంజూరుకు కృషి చేద్దామన్నారు. ప్రదాన సమస్యలలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ప్రజల సమస్యలకు పరిసా ్కరము చూపుదామని మంత్రిని కోరారు.




# డిఎస్‌పి.. మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డికు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**పగిడ్యాల, జనవరి 1,ప్రభాతవార్త**

నందికొట్కూరు మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డికి ఆయన స్వగృహంలో బుధవారం 2025 జనవరి 1 బుధవారం నూతన సంవత్సర శుభకాంక్షలు ఆత్మకూరు డిఎస్‌పి రామాంజినాయక్ తెలిపారు. దుశ్శాలు వాకప్పి పూలమాలలువేసిన బొకేను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బైరెడ్డి రాజశేఖరెడ్డి పరస్పర పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు రూరల్ సిఐ టి.సుబ్రమణ్యం, టౌన్ సిఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, పగిడ్యాల, జూపాటుబంగ్లా, నందికొట్కూరు ఎస్ఐలు శరత్‌కుమార్‌రెడ్డి, లక్ష్మినారాయణరెడ్డి, చంద్రశేఖర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన.. టిఎం రమేష్ మాదిగ

**తుగ్గలి, జనవరి 1,ప్రభాతవార్త**

పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంకుమార్‌కు పట్టణంలో స్థానిక టిడిపి కార్యాలయం నందు ఎమ్మార్పీఎస్,ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ,వడ్డే రంగస్వామి,రంగస్వామి ఆచారిలు మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల మాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిడ్డయ్య, మద్దిలేటి,రామాంజనేయులు,సుధాకర్‌తో పాటు మరింతమంది పాల్గొన్నారు.



## కళారాధన, దివ్యాంగుల కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

**నంద్యాల, 01 జనవరి, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణంలోని కళారాధన, దివ్యాంగుల కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకుని కళారాధన, దివ్యాంగుల సంక్షేమ సంఘం, ఐఎంఏ, లయన్స్‌క్లబ్ క్రీడా సంఘాల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కళారాధన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణకు కళాకారులు, దివ్యాంగులు, క్రీడాకారులు, క్రీడా సంఘాల నిర్వాహకులు, వైద్యులు, లయన్స్‌క్లబ్ సభ్యులు, చిన్న, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం సభ్యులతో పాటు వివిధ రంగాలకు చెందిన సభ్యులు, ప్రజలు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ నూతన సంవత్సరంలో కళా, క్రీడా, దివ్యాంగుల కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, వివిధ సంఘాల సభ్యుల సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని తెలిపారు.

## టీడీపీ జిల్లాధ్యక్షుడిని కలిసిన కౌతాళం మండల నాయకులు

– నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన నాయకులు



**కౌతాళం, జనవరి01, ప్రభాతవార్త;** టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షుడు పాలకుర్తి తిక్కారెడ్డిని బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా పెద్ద ఎత్తున కౌతాళం మండల టీడీపీ నాయకులు కలిశారు. పాలకుర్తి తిక్కారెడ్డి స్వగృహానికి చేరుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలలు వేసి సన్మానించారు. ఈ సందర్భంగా పాలకుర్తి తిక్కారెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరికీ కలిసి రావాలని, రైతులు, ప్రజలు, అన్ని వర్గాల వారు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. తిక్కారెడ్డిని కలిసిన వారిలో టీడీపీ నాయకులు చెన్నబసప్ప ధని, కొట్రేష్‌గౌడ్, రమేష్‌గౌడ్, కురుగోడు, వెంకటరెడ్డి, రాజబాబు, సిద్ధు, సోమన్న, రఘురామ్, కుంబళూరు సర్పంచ్ వీరేష్, దొడ్డనగౌడ్, ఉరుకుంద రవి, ప్రకాష్, రేవన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమర శిల్పి జకన్న జయంతి



**ఆళ్లగడ్డ, జనవరి 1, ప్రభాతవార్త:** అమర శిల్పి జకన్న ఆచారి జయంతిని బుధవారం ఆళ్లగడ్డ శిల్పకల నగర్ నందు ఘనంగా నిర్వహించారు. ఆయన జయంతి సందర్భంగా ఆళ్లగడ్డ విశ్వబ్రహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు శిల్పి రత్న దురగడ్డ రామకృష్ణామాచార్యులు, శ్రీశ్రీశ్రీ కాలికామాత దేవాలయ కమిటీ అధ్యక్షులు ప్రముఖ శిల్పి దురగడ్డ రవీంద్రాచార్యులు శిల్పి ఎద్దనపూడి శ్రీనివాసచార్యులు, శిల్పి వడ్ల సుబ్రమణ్యమాచారి, శిల్పి వీరభద్రచారి, శిల్పి ఎంవి బ్రహ్మయ్యచారిలను ఘనంగా సత్కరించారు. అనంతరం రామచారి విశ్వకర్మ మాట్లాడుతూ అమర శిల్పి జకన్న ఆచారి వారసత్వాన్ని కొనసాగిస్తు దేవాలయాల నిర్మాణం శిలా ప్రాణ ప్రతిష్ట కార్య క్రమంలో ప్రధాన భూమిక పోసిస్తున్నది శిలా శిల్పులు అన్నారు. ఇలాంటి శిల్పులను ప్రభుత్వం గుర్తించి దేవాలయాల్లో స్థాపతులుగా నియమించాలన్నారు. అలాగే ప్రభుత ్వం ఆధ్వర్యంఒల నిర్మిస్తున్న దేవాలయాల నిర్మాణాలలో స్థానిక శిల్పులకు అవకాశం కల్పించాలని కోరారు. అమరావతి రాజధాని ప్రాంతంలో శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ దేవాలయాన్ని నిర్మించాలన్నారు. ప్రభుత్వం ద్వారా రాయితీ రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మహిళా కమిటీ అధ ్యక్షురాలు దురగడ్డ అనురాధ, సభ్యులు కె విశాలాక్షి, వి వీరభద్రమ్మ, బి వెన్నెల శ్రీ, శ్రీశ్రీశ్రీ కాళికామాత దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగోడు మండల బిజెపి అధ్యక్షునిగా రాజశేఖర్‌రెడ్డి



**వెలుగోడు, జనవరి 1, ప్రభాతవార్త:** వెలుగోడు మండల బిజెపి అధ్యక్షునిగా పోతుల రాజశేఖర్‌రెడిని ఎన్నికల అధికారి అంజిరెడ్డి, అరవింద్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం స్థానిక బిజెపి కార్యాలయంలో అంజిరెడ్డి, అరవింద్‌రెడ్డిల పర్యవేక్షణలో మండల అధ ్యక్షుని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈఎన్నికల్లో పోతుల రాజశేఖర్‌రెడ్డిని రెండవసారి కూడ మండల బిజెపి అధ్యక్షునిగా ఎన్నుకొని బాధ్యతలు అప్పజెప్పడం జరిగింది. ఈసందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను రెండవసారి అప్పగించి బిజెపి రాష్ట్ర అధ ్యక్షురాలు దగ్గుబాటు పురంధేశ్వరీ, నంద్యాల జిల్లా కో ఆర్డినేటర్ అభిరుచి మధుకి, జిల్లా ఎన్నికల అధికారి చంద్రమౌలికి, మండల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే కాలంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పార్టీని విస్తృతంగా అభివృద్ధిచేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు ప్రతాప్ ఆచారి, నూలు నాగేశ్వర్‌రావు, పురుశోత్తమ్‌గౌడ్, శ్రీనివాసులు, వెంకటసుబ్బయ్య, పవన్, శేషాద్రి, మహేష్, తిరుపతయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా న్యూఇయర్ వేడుకలు

**దేవనకొండ, జనవరి 1, ప్రభాతవార్త:** 2025నూతన సంవత్సర వేడుకలు రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాజీ ఎంపిపి రామచంద్రనాయుడులు సొంతగ్రామమైన జిల్లెడబుడకలలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. వారికి నూతన సంవత్సర వేడుకలు తెలిపేందుకు మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, సానుభూతి పరులు అధిక సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. అలాగే దేవనకొండ మాజీ సర్పంచ్ ఉచ్చీరప్ప నివాసం వద్ద, టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర్‌గౌడ్ ఇళ్ల వద్ద నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంబాబు, ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్రగౌడ్, టిడిపి సీనియర్ నాయకులు వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్‌లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసేందుకు తరలివెళ్లారు. న్యూఇయర్ వేడుకల్లో ఎలాంటి సంఘటనలు జరుగకుండ సిఐ వంశీనాథ్ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. అలాగే ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు మండలం నుండి వైసిపి నాయకులు చిప్పగిరికి వెళ్లారు. వైసిపి నాయకులు కప ్పట్రాళ్ల దివాకర్‌నాయుడుకు న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపేందుకు వైసిపి నాయకులు కప్పట్రాళ్ల గ్రామానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**కరూ ్నలు మున్సి పల్, జనవరి 1, ప్రభాతవార్త:** నూతన సంవత ్సర వేడుకలు ఏఐటియుసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి మునియప్ప నగర అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్, చంద్రశేఖర్, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఈశ్వర్, కృష్ణారెడ్డి, రాము, అంజి, పురుశోత్తమ్‌లు కార్యాలయంలో కేక్ కట్‌చేసి కార్మికులకు, ఉద్యోగులకు అందరికి నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలియజేస్తు మంచిగా జరగాలని ఉద్యోగ సమస్యలు పరిష్కారమే మార్గంగా దిశగా ఈప్రభుత్వాలు నూతన సంవత ్సర కార్మికులకు పిలుపుఇవ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు నల్లన్న, పి మద్దిలేటి, నాగరాజు, గణేష్, ఉద్యోగ కార్మికనాయకులు పాల్గొన్నారు.

## బాధితా కుటుంబానికి ఆర్థిక సాయం

**గడివేముల, జనవరి01, ప్రభాతవార్త;** మండలంలోని గడిగరేవుల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త సల్కాపురం వెంకటరమణ తల్లి బుధవారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు కంది శ్రీనివాసులు బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంత్యక్రియల కోసం రూ.7 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటరమణ తల్లి మృతి బాధాకరమన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## నౌలకల్ గ్రామస్తులకు అండగా ఉంటాం..!

– సర్పంచ్ దంపతులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు



**పెద్దకడుబూరు, జనవరి 1, ప్రభాతవార్త**

తమను గెలిపించిన పార్టీ కార్యకర్తలు, గ్రామప్రజలకు అండగా ఉంటామని, గ్రామ అభివృద్ధి కొరకు తమవంతు కృషి చేస్తామని నౌలకల్ గ్రామ సర్పంచ్ పల్లవి నరేష్‌కుమార్ అన్నారు. బుధవారం నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నౌలకల్ గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు, గ్రామస్తులు సర్పంచ్ పల్లవి నరేష్‌లను పూలమాల, శాలువాలతో ఘనంగా సన్మానించిన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సేవ చేసేందుకే సర్పంచ్‌గా ఎన్నిక కావడం జరిగిందని ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ఈ సంవత్సర కాలంలో గ్రామస్తులు మంచి పంటలతో ఆయురారోగ్యాలతో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వగృహంలో మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మనూతన సంవత్సరం వేడుకలు



**వెల్దుర్తి, జనవరి1, ప్రభాతవార్త :**

నూతన సంవత్సరం సందర్భంగా పత్తికొండ నియోజకవర్గం లోని వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు బంధుమిత్రులు భారీగా తరలివచ్చి కర్నూల్ స్వగృహంలో ఉన్న పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ గారికి వైఎస్ఆర్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి చెరుకులపాడు ప్రదీప్ రెడ్డి గారికి, క్రిష్ణగిరి ఎంపీపీ వెంకటరామిరెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పత్తికొండ నియోజకవర్గం లోని ఐదు మండలాలలో ఉన్న నాయకులు, కార్యకర్తల రాకతో కొలహాలంగా సందడి నెలకొంది. ఈ నూతన సంవత్సర వేడుకలలో ఎంపీపీలు, జెడ్పిటిసిలు, మండల కన్వీనర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, మాజీ ఎంపీటీసీ, మాజీ ఎంపిటిసి సభ్యులు పాల్గొన్నారు..

## ఘనంగా నూతనసంవత్సర వేడుకలు

– ఆయా పార్టీల ప్రముఖులను కలిసిన నాయకులు



**వెల్దుర్తి, జనవరి1, ప్రభాతవార్త :** వెల్దుర్తి మండలంలో చిన్నారులను మొదలుకొని వృద్దుల దాకా నూతనసంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కెఇ శ్యాంబాబును పత్తికొండలో వెల్దుర్తి మండల తెదేపా నాయకులు, అన్ని శాఖల అధికారులు కలిసి మర్యాదపూర్వకంగా పూలబోకె అందించి, పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**–సిఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు:** వెల్దుర్తి పట్టణంలోని సర్కిల్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. వెల్దుర్తి, క్రిష్ణగిరి ఎస్సైలు అశోక్, వారి సిబ్బంది సిఐ మధుసూధన్‌ను కలుసుకొని పూలబోకె అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సిఐ చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. అదేవిధంగా వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర కేక్‌ను ఎస్సై అశోక్ సిబ్బందితో కలిసి కట్‌చేశారు. ఎస్సైను వారు పూలమాల, శాలువతో సన్మానించారు. అనంతరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

**– ఆయా పార్టీల ప్రముఖులను, గ్రామపెద్దలను కలిసిన నాయకులు:**

వెల్దుర్తి పట్టణంలో గ్రామనాయకులు మాజీ ఎంపిపి బొమ్మనదశరథరామిరెడ్డిని, కాంట్రాక్టర్ యల్లనాగిరెడ్డిని, వెల్దుర్తి తెదేపా కార్యాలయంలో జిల్లా తెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడును, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్‌ను, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్ గౌడ్‌ను, మండల తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డిని వారి అభిమానులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు కలిసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు వేసి కేక్‌లు కట్ చేయించారు. మండలంలోని యస్.బోయినపల్లిలో గ్రామనాయకులు యన్.కాంతారెడ్డిని, పుల్లగుమ్మిలో నాగేశ్వరరెడ్డిని, నర్సాపురంలో రాజేశ్వరరెడ్డిని, రామళ్లకోటలో రామక్రిష్ణఆచారిని వారి వారి అభిమానులు, గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమాలవేసి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు.

**–వైకాపా నాయకులను కలిసిన అభిమానులు...**

మండల కేంద్రమైన వెల్దుర్తిలో మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డిని గ్రామసర్పంచ్ శైలజ, జడ్పీటిసి దాదిపోగు సుంకన్నలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ వైకాపా కార్యదర్శి వెంకటనాయుడు, మైనారిటీ నాయకులు గట్టు ఆరిఫ్‌లతో పాటు పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు రవిరెడ్డికి పూలబోకెలు అందించి, పూలమాలలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మండలంలోని యల్.నగరంలో మాజీ జడ్పీటిసి దేశాయ్ సమీర్‌కుమార్‌రెడ్డిని, ఎస్.బోయినపల్లిలో వైకాపా యువనాయకులు యన్.అశోక్‌కుమార్‌రెడ్డిని వారి వారి అభిమానులు, గ్రామస్తులు మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమాలవేసి కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు. అభిమాన నాయకుల చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**రుద్రవరం, జనవరి 1, ప్రభాతవార్త:** మండల కేంద్రం రుద్రవరంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం నూతన సంవత ్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా టిడిపి మండల కన్వీనర్ గెలివి రంగనాయకులను మండల అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మీ, ఉపాధి హామి పథకం ఏపీఓ ప్రతాప్, ఏవో సుబ్రమణ్యం, సీనియర్ అసిస్టెంట్ షేడక్ బాబు, జూనియర్ అసిస్టెంట్ హరికిషన్, ముత్తులూరు మహిళా పోలీస్ లలితమ్మ తదితరులు కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చంద్రశేఖర్ యాదవ్, శ్రీనివాసులు యాదవ్‌లు ఉన్నారు.

## వైఎస్సార్‌సీపీ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తా

– వైఎస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి



**ఆదోనిలీగల్, జనవరి01, ప్రభాతవార్త;** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతం కోసం తాను అంకితభావంతో కృషి చేస్తానని, కార్యకర్తలను, నాయకులను, అందరినీ గౌరవిస్తూ ముందుకు కొనసాగుతానని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.చంద్రకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం తన కార్యాలయంలో ఆయన ప్రభాతవార్త దినపత్రికతో మాట్లాడారు. తమ ప్రభుత్వం లేకపోయినా గతంలో తమ ప్రభుత్వం ఉన్నప్పుడు తమను నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులు ఎందరో ఉన్నారని, వారందరి కోసం తాము కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ప్రజా సమస్యల కోసం తాము అహర్నిశలు సేవాభావంతో కృషి చేస్తామన్నారు. తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి అడుగుజాడల్లో ఆయన ఆదేశాల మేరకే ముందుకు కొనసాగి ప్రజాభివృద్ధి కోసం ముఖ్యంగా ఆదోని పట్టణాభివృద్ధి కోసం కృషి చేస్తామని చంద్రకాంత్‌రెడ్డి తెలిపారు.

## నిరాశ్రయులకు దుప్పట్లు పంపిణి



**నంద్యాల, జనవరి 1, ప్రభాతవార్త:** నూతన సంవత ్సరం సందర్భంగా నంద్యాల పట్టణంలోని నిరాశ్రయులైన నిరుపేదలకు వ్యాపార వేత్త గొల్ల రాజేష్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి చేశారు. 2025 నూతన సంవత ్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా పట్టణవాసులకు చలితీవ్రతం కావడంతో వారి ఆరోగ్యం దృష్టిలో వుంచుకొని దుప్పట్లు పంపిణి చేసినట్లు వారు తెలిపారు. ఈసందర ్భంగా ఖాజావుశేన్, నూర్ బాషా, ఇంటర్నేషనల్ హ్యూమన్‌రైట్స్ రాయలసీమ జోనల్ ఇంచార్జీ ఎన్ఎండి ఫయాజ్, టాప్ న్యూస్ రిపోర్టర్ షరీఫ్‌లు మాట్లాడుతూ చలితీవ్రత కావడంతో పట్టణ వాసులకు 250 మంది నిరాశ్రయులైన వారికి బెడ్‌షిట్లు, దుప్పట్లు పంపిణి చేశామనా ్నరు. గొల్ల రాజేష్ పేద ప్రజల కోసం తనవంతు సహాయంగా ప్రతి ఏడాది జనవరి 1న సేవాకార్యక్రమం నిర్వహిస్తున్న తెలిపారు. నిరుపేదలకు సహాయం చేసేందుకు ఎల్లప్పుడు మందుంటామని తెలిపారు.

## జనసేన ఆఫీసులో నూతన సంవత్సర వేడుకలు



**ఆళ్లగడ్డ, జనవరి 1, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం నూతన సంవత ్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ ఆళ్లగడ్డ తాలూక ఇంచార్జీ ఇరిగేల రాంపుల్లారెడ్డి ఇరిగేల సోదరులు హాజరయ్యారు. ఉదయం నుండి ఆళ్లగడ్డ తాలూక పరధిలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున జనసేన పార్టీ కార్యాలయానికి చేరుకొని కేక్ కట్‌చేసి ఇరిగేల సోదరులకు బోకేలు, పూలమాలలు నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇరిగెల రాంపుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలు అందరు ఎల్లవేళలా ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వుండాలన్నారు. వారికి జనసేన పార్టీ తరుపున ఎల్లప్పుడు మేం అండగా ఉంటామన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**చాగలమర్రి, జనవరి 1, ప్రభాతవార్త:** స్థానిక పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నూతన సంవత ్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక పాతబస్టాండ్ వద్ద రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్ అన్సర్‌బాషాను భారీ గజమాలతో నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. మండల టిడిపి ప్రదాన కార్యదర్శి అనిఫ్, వార్డు మెంబర్ మౌలాలిల ఆధ్వర్యంలో పెద్దమకానం వద్ద వున్న వైయస్ సర్కిల్ నుండి మెయిన్ బజార్ వద్ద 200 కేజిల భారీ గజమాలతో నాయకులు, కార్యకర్తలు భారీ ఊరేగింపుతో తీసుకువచ్చి ఎంఎస్ అన్సర్ బాషాను సత్కరించారు. అలాగే పట్టణంలోని టిడిపి నాయకులు కొలిమి ఉశేన్‌వలి, కొలిమి షరీఫ్, 4వ ఎంపిటిసి జట్టి నాగరాజు, చల్లా నాగరాజులను పట్టణంలోని పలు కాలనీకి చెందిన నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్‌చేసి నూతన సంవత ్సరం సంబరాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జల్సా గౌస్, గఫార్, రాజేంద్ర, మాబులాల్, నాగూర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నూతన సంవత్సర వేడుకలు

: పట్టణంలోని ఎస్పీజిపాలెంలో ప్రత్యేక ప్రార్థనాలు

: రెవరేన్ త్యాగరాజు బాబు ఆధ్వర్యంలో వాఖ్యబోధన





**ఆత్మకూరు, జనవరి01, ప్రభాతవార్త:** క్రిస్మస్ పండుగను పురష్కరించుకోని నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా పట్టణంలోని ఎస్పీజిపాలెం సిఎస్ఐ చర్చిలో బుదవారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించి నూతన సంవత్సర వేడుకల సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. పరిశుద్ధ పౌలు చర్చిలో రెవరేన్ కలుబండి త్యాగరాజు బాబు సంఘంలో పిల్లలకు పెద్దలకు ప్రత్యేక ప్రార్థనాలు చేసి వాఖ్యబోధన అందించారు. ముందుగా నూతన సంవత్సర వేడుకల సందర్భంగా చర్చిలో ఏసుక్రీస్తు భక్తి గీతాలు పాడుతూ చర్చి చుట్టు ప్రదర్శనలు చేశారు. పలు అద్యాయాలతో దేవుని వాఖ్యాని అందించారు. అనంతరం సంఘంలోని చిన్నపిల్లలు, పురుషులు, మహిళలు అందరు కలసికట్టుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికి ఒకరు తెలియజేసుకున్నారు. సంఘంలోని అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ప్రత్యేక ప్రార్థనాలు నిర్వహించారు. దేవుని ఆశీర్వాదంతో సంఘంలో సేవ కార్యక్రమాలు చేస్తున్న ప్రతి ఒక్కరి కోసం ప్రార్థనాలు నిర్వహించారు. ప్రముఖులకు, రాజకీయ నాయకులకు, ప్రజాప్రతినిధులకు వివిద రంగాల వ్యాపారస్తులకు సిఎస్ఐ సంఘం తరుపన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రార్థనలో సంఘ పెద్దలు మురహరి పెద్దనాగరాజు, మురహరి సుందరావు, గోవిందుల సుందరావు, మురహరి చంద్రబాబు, బందెల నాగన్న, మురహరి జయన్న, మురహరి సురేష్‌కుమార్, ఆగష్టిన్, పేట కర్నాకర్, సంఘ పెద్దలు, మహిళలు, పురుషులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

– భారీగా తరలివచ్చిన వైసీపీ కార్యకర్తలు అభిమానులు

– నూతన ఉత్తేజం నింపిన వైసీపీ కార్యకర్తల న్యూ ఇయర్ వేడుకలు



**ఆలూరు రూరల్, జనవరి1, ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు నూతన సంవత్సరం సందర్భంగా చిప్పగిరిలో ఎమ్మెల్యే విరూపాక్షి నివాసంలో సందడి వాతావరణం నెలకొంది. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ఎమ్మెల్యే నివాసంలో నియోజకవర్గంలో ఉండే పార్టీ కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి భారీ గజమాలలతో, పూలబొకేలతో, పూలదండలతో ఎమ్మెల్యే విరూపాక్షి వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే పిలుపు మేరకు మరికొందరు అభిమానులు నోట్ పుస్తకాలు, ఎగ్జామ్ ప్యాడ్ ఎమ్మెల్యేకు అందజేసి ఇంటి వద్ద సందడి చేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిప్పగిరిలో భారీగా అభిమానులు, కార్యకర్తలు తరలిరావడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరూపాక్షి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త, నాయకుడికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాబోయే స్థానిక ఎన్నికల్లో ఇదే ఉత్సాహం చూపిస్తూ వైసీపీ అభ్యర్థులను గెలిపించాలని అలాగే నూతన సంవత్సరంలో ఆలూరు నియోజకవర్గ ప్రజలు అష్టఐశ్వర్యాలు, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో జీవితం గడపాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే ఆలూరు నియోజకవర్గంలోని వైసీపీకి చెందిన ఎంపిటిసి, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, సర్పంచ్‌లు, చిప్పగిరికి భారీగా తరలిరావడంతో మండలంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో చిప్పగిరి ఎంపిపి భర్త నారయ్య, వైసీపీ ఆలూరు మండల కో కన్వీనర్ వీరేష్, వైసీపీ హాలహర్వి మండల కో కన్వీనర్ మల్లికార్జున, మాసునూరు నెట్టెప్ప, ఆలూరు యువనాయకులు రాజు, సాయి, సోము తదితరులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## సీఐ రమేష్‌బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మండల ప్రజలు



**కొలిమిగుండ్ల, జనవరి1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబుకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో సీఐ రమేష్‌బాబు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ శాంతి భద్రలను పరిరక్షిస్తూ మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ప్రమాదాల సమయంలో విలువైన ప్రాణాలు కాపాడుకోవాలని ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజలకు సేవలు అందిస్తున్న సీఐ రమేష్ బాబుకు అధిక సంఖ్యలో ప్రజలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏసిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఏసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, హ్యుమన్ రైట్స్ చైర్మన్ ఆర్.కె.కంబగిరిస్వామి తదితరులు తెలిపారు.

## అధికారులు మండల అభివృద్ధికి కృషి చేయాలి

– ఎంపిపి దేగులపాడు జూటూరు హేమలత



**చిప్పగిరి, జనవరి 1, ప్రభాతవార్త :** అధికారులు మండల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపిపి దేగులపాడు జూటూరు హేమలత పేర్కొన్నారు. బుధవారం నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఎంపిడిఓ అల్లాబకాష్, ఏపిఓ జుబేర్ అహ్మద్, ఈఓపిఆర్‌డి బాలన్న, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు సురేంద్ర, ప్రమీల, నరసింహనాయక్ తదితరులు ఎంపిపి స్వగృహానికి వెళ్లి పుష్పగుచ్ఛం అందచేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి పలు అభివృద్ధి అంశాలపై సిబ్బందితో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భర్త దేగులపాడు జూటూరు మారయ్య పాల్గొన్నారు.

## మైనార్టీ మహిళలకు అవకాశం కల్పించాలి



**ఆదోని, జనవరి 1, ప్రభాతవార్త :** ఆదోని టిడిపి తరుపున మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్‌గా బిసి మైనార్టీ మహిళలకు అవకాశం కల్పించాలని రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి సాధికా బేగం అన్నారు. బుధవారం ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే పార్థసారథి, టిడిపి ఇంచార్జ మీనాక్షినాయుడు, జనసేన ఇంచార్జ మల్లప్పల ఆధ్వర్యంలో ఆదోని నియోజకవర్గంలో పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నానన్నారు. నేను అధికార పార్టీ ఆగడాలను ఎదుర్కొని టిడిపి అధికారంలోకి వచ్చేందుకు శ్రమించి ధర్నాలు, దీక్షలు చేసినట్లు తెలిపారు. అధిష్టానం ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు. కావున ఆదోని టిడిపి తరుపున మార్కెట్‌యార్డు చైర్మన్‌గా బిసి మైనార్టీ మహిళలకు మొదటి అవకాశం కల్పించాలని ఆమె కోరారు.

## దీర్ఘకాలిక సమస్యకు పరిస్కారము చూపిస్తున్న ఈఓ ప్రకాశ్ నాయుడు



**కోవెలకుంట్ల, డిశంబరు 1 ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణము ఏర్పిడింది మొదలు అక్కడ రోడ్డు ఇరుకుగా ఉన్న కూడా దానిని వెడల్పు చేయడానికి ఇంత వరకు ఎవరు సాహసించ లేదు. అయితే ఇటీవల ఈఓఆర్డి, ఈఓగా బాద్యతలు చేపట్టిన ప్రకాశ్‌నాయకుడు ఈ పనికి దైర్యముగా ముందుకు రావడముతో అక్కడి దీర్ఘకాలంగా ఉన్న సమస్యకు పరిస్కారము లబించనుంది. కోవెలకుంట్ల మేజరు పంచాయతీలో సంత పేట మార్కెట అనుకుని ఉన్న యస్‌టి కాలనీ వద్ద రోడ్డు చాలా ఇరుకుగా ఉంది. అందులో బాగంగా కొందరు రోడ్డు అక్రమించుకుని ముందుకు సాగారు. దానికి గత ఏడాది గ్రామ పంచాయితీ కూల్చడానికి ప్రయత్నించింది. దీనితో కోర్టు స్టే తేవడముతో అది నాడు బంద్ అయింది. అయితే ఇటీవల రెండు మార్లు కోవెలకుంట్ల గ్రామ పంచాయితీకి ఈఓగా బాద్యతలు చేపట్టిన ప్రకాశ్ నాయడు కోవెలకుంట్లను పరిశుబ్రమైన కోవెలగా మార్చడానిక శ్రీకారము చుట్టారు. అందులో బాగవంగా ముందుగా బనగానపల్లె వైపు ఉన్న అర్‌అండ్‌బి రోడ్డును అక్రమణదారును అందరినీ కాళీ చేయించారు. అనంతరము పట్టణంలోని పలు కాలనీల్లో పర్యటించి అక్రమణలు తొలగించాలని కోరారు. అనంతరము సంత మార్కెట్ వద్ద ఉన్న ఎస్‌టి కాలనీ వెంట ఉన ్న డ్రైనేజిని పునరుద్దించడానికి సాహసోపేతముగా ముందుకు దూకారు. దీనికి ఎంతో కాలం నుండి పరస్కారము కాని సమస్యను పరిస్కారించి ఈఓ అంటే ఇలా ఉండాలనిపించుకుంటున్నారు. అందుకే ఇలాంటి అదికారులయ పుస్కరాలకు ఒకరు వస్తుంటారని ప్రజలు అంటున్నారు

## 2025 రాష్ట్రోపాద్యాయ క్యాలెండరు, డైరీ అవిస్కరణ



**కోవెలకుంట్ల, డిశంబరు 1, ప్రభాతవార్త**

రాష్ట్రోపాద్యాయ సంఘం క్యాలెండరు, డైరిని యంఈఓలు, వెంకటరామిరెడ్డి రాజయ్య విడుదల చేశారు. స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద యస్‌టియూ మాజీ ప్రదాన కార్యదర్శి జివియస్‌ప్రసాదు నేతృత్వంలో ఈక్యాలెండరును అవిస్కరించారు.

# అంబరానంటిన న్యూ ఇయ్యర్ వేడుకల సంబరాలు

– నేతల ఇళ్ల దగ్గర హడావిడి



**కోడుమూరు,జనవరి1,ప్రభాతవార్త:** కోడుమూరులో న్యూఇయ్యర్ వేడుకల సంబరాలు అంబరానంటాయి. ప్రతి ఏటా కొత్త సంవత్సర వేడుకలల్లో అన్ని రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజా సంఘాలు,స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, ప్రజలు,మహిళలు,చిన్నారుల సైతం పాలు పంచుకుంటూ ఎంతో ఆనందడోయానంలో మునిగితేలారు. గత వారం రోజుల నుంచి కోడుమూరులో న్యూఇయ్యర్ వేడుకలు ప్రారంభం అయ్యాయి. ఉదయం నుంచి రాత్రి వరకూ కూడా పట్టణంలో పలు చోట్ల కొత్త సంవత్సర వేడుకల సందడ్లు దర్శనమిచ్చాయి. ప్రధాన రహదారుల్లో ప్రజలంతా న్యూ ఇయ్యర్ వేడుకల శుభాకాంక్షలు తెలుపుకుంటూ వారితో చేసుకున్న సరదాలు ప్రతి ఒక్క హృదయాలను పులకరించాయి. బుధవారం ఉదయం కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి ఇంటి దగ్గర న్యూ ఇయ్యర్ వేడుకల హడావిడి కనిపించింది. ఎమ్మెల్యేకు కొత్త సంవత్సర వేడుకల శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ స్థాయి టీడీపీ శ్రేణులు,ఆయా మండలాలల్లో పనిచేసే అధికారులంతా ఎమ్మెల్య ఇంటికి వెళ్లి న్యూఇయ్యర్ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ భాగ్యరత్న పాలక వర్గం,పంచాయతీ సిబ్బందితో న్యూ ఇయ్యర్ వేడుకలను జరుపుకున్నారు. అదే విధంగా టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్‌లు కె.యి రాంబాబు,సి.బి లతల ఇళ్ల దగ్గర వారాభిమానులతో న్యూ ఇయ్యర్ వేడుకలను పంచుకున్నారు. అదే విధంగా సినియర్ రాజకీయ పార్టీ నేతలైన కోట్ల హరిచక్రపాణిరెడ్డి, అమడగుంట్ల క్రిష్ణారెడ్డి ఇళ్ల దగ్గర అభిమానులు,అనుచర వర్గాలు,పార్టీ నాయకులు,కార్యకర్తలు భారీగా కర్నూలుకు వెళ్లి నేతలకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్ని చోట్ల ఈ ఏడాది న్యూఇయ్యర్ వేడుకల కొలాహలాలు కనిపించాయి. ఏది ఎమైన ఈ సంవత్సర ప్రారంభంలో జరిగిన న్యూ ఇయ్యర్ వేడుకలు ప్రశాంతంగా జరిగాయి. ఈ విధంగా కావడానికి ఈ ఏడాది స్థానిక పోలీసులు సంబరాలు ప్రశాంతంగా జరిగేందుకు తీసుకున్న చర్యలు ఫలించాయని చెప్పవచ్చు.

## చిన్నహ్యాట శేషగిరికి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని కేటాయించాలి..!

:- తెదేపా యువ నాయకులు ఎల్లార్తి చిదానంద



**ఆలూరు,జనవరి 1,ప్రభాతవార్త:** ఆలూరు నియోజకవర్గంలోని ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఎస్‌సి రిజర్వుడు కాబడినందున తెలుగుదేశం పార్టీ అధిష్టానం,ఆలూరు తాలుక నాయకులు ఆలూరు అసెంబ్లీలో మెజార్టీ ఓటుబ్యాంకు కలిగిన మాదిగలకు సముచిత స్థానం కల్పించేలా గత 30సం॥లుగా తెదేపా అభ్యున్నతికై అహర్నిషలు పాటుపడుతున్న రాష్ట్ర దళిత నాయకులు,తెదేపా సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరికి ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని కేటాయించాలని తెదేపా యువ నాయకులు ఎల్లార్తి చిదానంద కోరారు. బుధవారం తెదేపా యువ నాయకులు చిదానంద ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో ఎన్నడూ ఏ పదవిని ఆశించకుండ తెలుగుదేశం పార్టీ సమిష్టి సాధికారతకై రాజీలేని సేవలను అందిస్తూ పార్టీ విజయమే ప్రథమ లక్ష్యంగా గత 30సం॥లుగా వివిధ తెదేపా అభ్యర్థుల విజయానికై విశేషంగా కృషి చేయడంతో పాటు మంత్రాలయం,బనగానపల్లె లాంటి నియోజకవర్గాలలో టిడిపి తరుపున ఎన్నికల సమన్వయకర్తగా వ్యవహరించి తన కార్యదక్షతను నిరూపించుకున్నారన్నారు. కాగా నేటివరకు ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్లుగా నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులకు అవకాశం కల్పించినప్పటికీ ఇప్పటిదాకా హొళగుంద మండలానికి తగిన గుర్తింపు లభించకపోగా,ఇప్పటికైనా హొళగుంద మండలానికి సముచిత స్థానం కల్పిస్తూ తెదేపా అధిష్టానం తప్పకుండ అపార అనుభవం కలిగిన సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరికి మార్కెట్‌యార్డు చైర్మన్‌గా అవకాశం కల్పించాలని ఇది ఆలూరు నియోజకవర్గంలోని వివిధ దళిత సంఘాల మరియు నాయకుల అభిలాష అని ఆయన కోరారు.

## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**క్రిష్ణగిరి,జనవరి1,ప్రభాతవార్త:** నూతన సంవత్సర వేడుకలను మండల ప్రజలు బుధవారం రోజు ఘనంగా జరుపుకున్నారు.ఇండ్ల ముందర రంగురంగుల రం౧ వల్లులను స్త్రీలు అలంకరించారు.చూడానికి ఎంతో ముచ్చటగా ఉన్నాయి.క్రిస్టియన్ సోదరి,సోదరీ మణులు నూతన వస్త్రాలను ధరించి చర్చీలకు హజరైనారు.నూతన సంవత్సరం అంతా మంచి జరిగాలని యేసును ప్రార్థించారు. అదికార టి.డి.పి నాయకులు పత్తికొండకు వాహనాల్లో తరలి వెళ్లి ఎమ్మెల్యే కె.యి శ్యాంకుమార్‌కు పుష్పగుచ్చాలు,పూలమాలలు వేసి అభినందనలు తెలియజశారు.అలాగే మాజీ మంత్రి కె.యి ప్రభాకర్‌కు,మాజీ జెడ్.పి.టి.సి కె.యి జయన్నకు అభినందనలు తెలియజేశారు.నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సం ఘటనలు పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## కనకాద్రిపల్లెలో అయ్యప్పస్వామి గ్రామోత్సవం



**కొలిమిగుండ్ల, జనవరి1, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కనకాద్రిపల్లె గ్రామంలోని బుధవారం ఉదయం అయ్యప్పస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం మధ్యాహ ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే సాయంత్రం అయ్యప్పస్వామి భక్తులు గ్రామోత్స వం నిర్వహించారు. అయ్యప్పస్వామి రథం వెంబడి అయ్యప్ప భక్తులు భజనలు చేసుకుంటూ శరణం అయ్యప్ప శరణం అయ్యప్ప అంటూ పాడుకుంటూ గ్రామంలోని పురవీధుల గుండా అయ్యప్పస్వామి పాటలతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి గ్రామ టీడీపీ నాయకుడు వి.ఆర్.లక్ష్మిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పుచ్చ వెంకట మల్లారెడ్డి, ఎస్.పెద్ద పెద్దిరెడ్డి, బుడ్డా ఓబులేసు, గ్రామ సర్పంచ్ బుడ్డా శివశంకర్, అయ్యప్పస్వామి భక్తులు డాక్టర్ గౌడ్, సుబ్బరాయుడు, బైరెడ్ల వీరశేఖర్, రాంమోహన్, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలి

:- వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె గిరి



**హొళగుంద,జనవరి 1,ప్రభాతవార్త:** 2025నూతన సంవత్సరంలో ప్రజలందరు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్‌కె గిరి ఆకాంక్షించారు. బుధవారం చిప్పగిరి వైసిపి పార్టీ కార్యాలయంలో నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే విరుపాక్షికి మొక్క,పుస్తకాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్‌కె గిరి మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే విరుపాక్షి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేకి కృషి చేస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయన్నారు. ఎమ్మెల్యే విరుపాక్షి గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కోకన్వినర్ రవి,నెరణికి తాండ సర్పంచ్ రామనాయక్, మంజు నాయక్, రమేష్,గూండా నాయక్,సాదన్న, కృష్ణనాయక్,విఠల్ నాయక్,వెంకటేష్ నాయక్,మల్లేష్ నాయక్‌లు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ



**ఆదోని,జనవరి 1,ప్రభాతవార్త:** పట్టణంలోని ఉప విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఉప విద్యాశాఖాధికారి వెంకట రమణారెడ్డి మండల విద్యాధికారులు రాజేంద్ర ప్రసాద్, శ్రీనివాసులు యుటిఎఫ్ డైరీ,అధ్యాపక దర్శిని క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప విద్యాశాఖాధికారి వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యా పరిరక్షణకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. యుటిఎఫ్ డైరీ అధ్యాపకదర్శిని ఉద్యోగులు, ఉపాధ్యా యులకు ఎన్నో సందేహాలను నివృత్తి చేస్తుందని సమస్యల పరిష్కారానికి దిక్సూచిలాంటిదని తెలిపారు. అలాగే మండల విద్యాధికారులు మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోలని సూచించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాయ అధ్యక్షులు జీవిత,జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప,జిల్లా ఆడిట్ కమిటీ కన్వినర్ శ్రీనివాసులు,జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్లు రామాంజనేయులు,మల్లికార్జున,మండల అధ్యక్షులు నాగేంద్రుడు,ఆస్పరి మండల కార్యదర్శి బాబు,యుటిఎఫ్ సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, పాపయ్య,జంబలింగయ్య, శివకుమార్‌గౌడ్,రంగన్న, లింగన్న,మైముద్దీన్,విష్ణు,నాగేష్,ఎంఆర్‌సి సిబ్బంది,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏపి స్కిల్ డెవలప్‌మెంట్ ఆద్వర్యంలో జాబ్‌మేళా



**ఆలూరు,జనవరి 1,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆద్వర్యంలో ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఈ నెల 3వ తేదీన జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎల్ ఆనంద్ రాజ్‌కుమార్,కళాశాల ప్రిన్సిపల్ రమాదేవిలు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్‌మేళాలో బిఎంఎస్ సెక్యూరిటీస్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలు పాల్గొం టున్నట్లు తెలిపారు. జాబ్‌మేళాలో హాజరయ్యే నిరుద్యోగ, యువతీ యువకులు విద్యార్హతలు పదవ తరగతి, ఇంటర్,ఏదైనా డిగ్రీ చదివి 19-45సం॥లలోపు వయసు కలిగిన అభ్యర్థులు అర్హలని ఈ జాబ్‌మేళాలో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకు రూ.16నుండి 21వేలు వరకు జీతం ఉంటుందని తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ,యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆసక్తి గల నిరుద్యోగ యువతీ,యువకులు శుక్రవారం ఉదయం 10గంటలకుప్రారంభం అవుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9010003132ను సంప్రదించాలన్నారు.

## నూతన సంవత్సరంలో మరిన్ని విజయాలు సాధించాలి

-రైట్.రెవ.డా.జేకబ్ మధుకర్ బాబు



**నంద్యాల టెక్కె, జనవరి 1, ప్రభాతవార్త:** నూతన సంవత ్సరంలో మరిన్ని విజయాలు సాధించి అందరి మన్ననలు పొంది సంతోషంగా ఉండాలని రైట్.రెవ. డా.జేకబ్ మధుకర్ బాబు అన్నారు. బుధవారం మునగాలలో నూతనసంవత ్సరాన్ని పురష్కరించుకొని సిఎస్ఐ చర్చిలో క్రైస్తవ సోదరులనుద్దేశించి మాట్లాడుతూ విజయాలను స్ఫూర్తిగా అపజయాలను పాఠాలుగా మార్చుకొని అందరికి ఆదర్శంగా నిలవాలని అందరిలో ఉండాలని సందేశమిచ్చారు. ఈ క్రొత్త సంవత్సరం మీ జీవితంలో ఆనందం మరియు సంపన్నత తీసుకురావాలి కోరారు. ఈకార్యక్రమంలో సంఘపెద్దలు ఎస్ జ్ఞానవరం, పి ప్రభుదాసు, డి యేసన్న, డి శ్రీనివాసులు, సంఘ సభ్యులు అఖీల్, ఏసుదాస్, సుబ్బరాయుడు, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్

**వెలుగోడు, జనవరి 1, ప్రభాతవార్త:** వెలుగోడు మండల తెలుగు సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురష్కరించుకొని జనవరి 6న ఉమ్మడి జిల్లా సాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రామకృష్ణ, జయరాముడు, శ్రీను, సురేష్, నాగశివ, తిమ్మప్పలు బుధవారం తెలిపారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఈ టోర్నమెంట్ వెలుగోడు డిగ్రీ కళాశాల పక్కనున్న మైదానంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. అసక్తిగల క్రీడాకారులు రూ.600లు ఎంట్రీ ఫీజు 5వతేది సాయంత్రంలో చెల్లించివారికి టోర్నమెంట్‌లో ప్రవేశం ఉంటుందన్నారు. మ్యాచ్‌కు సంబంధించిన టెన్నిస్ బాల్స్ నిరా ్వహకుల వద్దనే కొనుగోలు చేయాలన్నారు. మ్యాచ్ 8 ఓవర్లు మాత్రమే టోర్నమెంట్‌లో గెలుపొందిన వారికి మొదటి బహుమతి రూ.30,016లు, రెండవ బహుమతి రూ.15,016లు, మూడవ బహుమతి రూ.7,016లతో పాటు ట్రోఫీలను అందజేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు జయరాం 9640021931, సురేష్ 8328467691 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ప్రజారోగ్య సిబ్బందితో న్యూఇయ్యర్ వేడుకలు



**కోడుమూరు,జనవరి 1, ప్రభాతవార్త :** స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో బుధవారం న్యూఇయ్యర్ వేడుకలు ఘనంగా జరిగాయి. పంచాయతీ పరిధిలో పనిచేసే ప్రజారోగ్య సిబందితో గ్రామ సర్పంచ్ భాగ్యరత్న పాలకవర్గంతో కొత్త సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె పాలక వర్గం సమక్షంలో న్యూఇయ్యర్ వేడుకల కేకును కట్ చేసి వాటిని సభ్యులందరికీ పంచిపట్టారు. ఈ సందర్భంగా ఆమె వేడుకల నుద్దేశించి ప్రసంగించారు. కొత్త సంవత్సరంలో అందరూ శుఖ సంతోషాలతో గడపాలని , అంతే గాక గ్రామ పరిశుభ్రతపై సిబ్బంది చూపే సేవలు వెలకట్టలేమన్నారు. ఇలాంటి వేడుకలు మీ మధ్యలో జరుపుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య, పంచాయతీ వార్డు సభ్యులు ప్రతాప్‌రెడ్డి,రామచంద్రుడు,జూనియర్ అసిస్టెంట్ సురేష్ కుమార్,పిఎస్ శ్రీకాంత్,డిజిటల్ అసిస్టెంట్ మల్లికార్జున,వాటర్ మెన్స్ శేఖర్,అంజాద్,గువ్వల శ్రీను,వెంకటేశ్వర్లు,ప్రజారోగ్య సిబ్బంది చంద్ర,మద్దిలేటి,విజయ్,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గూడూరులో ఘనంగా న్యూ ఇయ్యర్ వేడుకలు



**గూడూరు,జనవరి1,ప్రభాతవార్త:** గూడూరు పట్టణంలో బుధవారం న్యూ ఇయ్యర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల సందర్భంగా గూడూరు పట్టణంలోని టీడీపీ శ్రేణులు కర్నూలు ఎంపి బస్తిపాటి నాగరాజు ఇంటికి వెళ్లి ఎంపికి న్యూ ఇయ్యర్ వేడుకలను తెలిపారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు ఎంపికి శాలువ కప్పి,పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు. అదే విధంగా గూడూరు పట్టణంలో నగర పంచాయతీ కార్యాలయంలో కూడా న్యూఇయ్యర్ వేడులను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. పంచాయతీ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు,వైఎస్ చైర్మన్ ఆస్లాం,ఎల్.వెంకటేశ్వర్లు ఇంటి దగ్గర వైకాపా శ్రేణులు అంతా కొత్త సంవత్సర వేడుకలను ఎంతో సరదగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారి ఇళ్ల దగ్గర అభిమానుల సమక్షంలో న్యూఇయ్యర్ వేడుకల కేకును కట్ చేసి వాటిని వారందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో రెండవ చైర్మన్ లక్ష్మన్న,కౌన్సిలర్లు ఖలీల్,నందకిశోర్,టీచర్ కిశోర్,మద్దిలేటి,కోఆప్షన్ సభ్యులు మదార్,టీడీపీ నాయకులు నాగప్ప,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అందుకోవాలి

:- సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్



**హొళగుంద,జనవరి 1,ప్రభాతవార్త:** ఆలూరు తెదేపా ఇంచార్ ్జ వీరభద్రగౌడ్ రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అందుకోవాలని సిబిఎన్ ఆర్మీ ముల్లా మోయిన్ అన్నారు. బుధవారం ఆలూరులోని తెదేపా కార్యాలయంలో ఇంచార్ ్జ వీరభద్రగౌడ్‌కు శాలువా,పూలమాలతో సత్కరించి ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా నాయకుడు,ప్రజా సేవకుడు వీరభద్రగౌడ్ అని అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికై కృషి చేస్తారన్నారు. ఆలూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ నియోజకవర్గ ప్రజల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. వీరభద్రగౌడ్‌కు దేవుడు,నియోజకవర్గ ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. అలాగే ఎల్ఎల్‌సి డిస్ట్రిబ్యూటర్ చైర్మన్ మిక్కిలినేని వెంకటశివప్రసాద్,యువ నాయకుడు గిరిమల్లేష్‌గౌడ్‌లకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాతృత్వం అనేది దేవుడిచ్చిన గొప్ప వరం....

– ఫాదర్ కోలా విజయరాజు, బాబు



**ఆదోనిలీగల్, జనవరి01, ప్రభాతవార్త;** ఈ సృష్టిలో మాతృత్వం అనేది దేవుడిచ్చిన అద్భుతమైన గొప్ప వరమని ఫాదర్ కోలా విజయరాజు, బాబులు అన్నారు. నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని మండిగిరిలో ఉన్న బాలయేసు కతోలిక చర్చిలో ఘనంగా వేడుకలతో పాటు తల్లి మాతృత్వ పండగ సంబరాలు జరుపుకున్నారు. విచారణ గురువు, డీన్ కోలా విజయరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకలు అత్యంత అద్భుతంగా జరిగాయి. ఈ లోకంలో మరియ తల్లి క్రీస్తు ప్రభువుకు జన్మనిచ్చి ప్రపంచ మానవాళి మనుగడకు వెలుగుగా, రక్షణగా రూపురేఖలు దిద్దడం జరిగిందన్నారు. సృష్టిలో తల్లి అమృతం లాంటిదని అమ్మ తన మాతృత్వం ద్వారా మానవులమైన మనలకు ప్రధాన కారకురాలిగా మారిందన్నారు. అమ్మ అనే పిలుపుకు నోచుకోవడం మనందరి అదృష్టంగా భావించాలన్నారు. మరియ తల్లి మాతృత్వం ద్వారా ఈ లోకంలో ముఖ్యంగా మానవుల మనుగడకు పునాదిరాళ్లుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం చర్చి ప్రాంగణంలో నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని భారీ కేకులను కట్ చేసి ప్రజలందరికీ పంపిణీ చేశారు. గత 2024 సంవత్సరానికి గుడ్ బై చెప్పి నూతన సంవత్సరం 2025కు స్వాగతం పలికారు. మానవాళి మనుగడ కోసం ఆధ్యాత్మికశక్తితో పాటు వినయ విధేయ క్రమశిక్షణ, భారతదేశ సంస్కృతి సంప్రదాయం కూడా పాటించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కన్యస్త్రీలు, క్రైస్తవులు, యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యూటీఎఫ్ డైరీ క్యాలెండర్ అధ్యాపక దర్శిని ఆవిష్కరణ

– ఉప విద్యాశాఖ అధికారి వెంకటరమణారెడ్డి చేతులమీదుగా ఆవిష్కరణ



**ఆదోనిలీగల్, జనవరి01, ప్రభాతవార్త;** ప్రభుత్వ పాఠశాల విద్యా పరిరక్షణకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆదోని ఉప విద్యాశాఖ అధికారి వెంకటరమణారెడ్డి అన్నారు. ఈ మేరకు స్థానిక ఉప విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఉప విద్యాశాఖ అధికారి వెంకటరమణారెడ్డి, మండల విద్యాధికారులు రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు చేతులమీదుగా యూటీఎఫ్ డైరీ అధ్యాపక దర్శిని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆదోని ఉప విద్యాశాఖ అధికారి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ యూటీఎఫ్ డైరీ అధ్యాపక దర్శిని ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు ఎన్నో సందేహాలను నివృత్తి చేస్తుందన్నారు. సమస్యల పరిష్కారానికి దిక్సూచీ లాంటిదన్నారు. ఉపాధ్యాయుల సర్వీసుకు సంబంధించి అనేక విషయాలు వీటిలో పొందుపరిచారన్నారు. మండల విద్యాశాఖ అధికారులు రాజేంద్రప్రసాద్, శ్రీనివాసులు మాట్లాడుతూ నేడు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు క్రమశిక్షణరహితంగా తయారవుతున్నారన్నారు. ఇది సమాజ పతనానికి దారి తీస్తుందన్నారు. విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా సహాయ అధ్యక్షులు జీవిత, జిల్లా కార్యదర్శి గాదిలింగప్ప, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ శ్రీనివాసులు, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్లు రామాంజనేయులు, మల్లికార్జున, ఆదోని మండలాధ్యక్షులు నాగేంద్రుడు, ఆస్పరి మండల కార్యదర్శి బాబు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు కృష్ణమూర్తి, పాపయ్య, జంబులింగయ్య, శివకుమార్‌గౌడ్, రంగన్న, లింగన్న, మైముద్దీన్, విష్ణు, నగేష్, ఎంఆర్‌సీ సిబ్బంది మొదలైన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పగిడ్యాల మండలంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**పగిడ్యాల, జనవరి 1, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో 2025 జనవరి 1వతేదీ బుధవారం నూతన సంవత్సరవేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని నెహ్రూనగర్, పికె.ప్రాగటూరు, పాత ముచ్చుమర్రి, కొత్త ముచ్చుమర్రి, వనములపాడు, ఆంజనేయనగర్, బీరవోలు, సంకిరేణిపల్లె, పగిడ్యాల, పాలమర్రి, లక్ష్మాపురం, పడర ప్రాతకోట, తూర్పు ప్రాతకోట రైతుపల్లె గ్రామాలలో నూతన సంవత్సరవేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు ఎంపి డాక్టర్ బైరెడ్డి శబరి, మాజీ ఎంఎల్‌ఏ బైరెడ్డి రాజశేఖరెడ్డి వారి స్వగృహానికి వెళ్లి దుశ్శాలువాలతో సన్మానంచేసి పూలవాలువేసి తమ నూతన సంవత ్సర శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా నంద్యాల పార్లమెంటు టిడిపి ఇన్‌చార్జి మాండ్ర శివానందరెడ్డి, మాండ్ర ఉమాదేవి, ఎంఎల్‌ఏ జయసూర్య వారి స్వగ్రామమైన అల్లూరుకి వెళ్లి దుశ్శాలువాలతో వారిని సన్మానం చేసి పూలమాలలువేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా కర్నూలులోని వారి స్వగృహంలో పాణ్యం ఎంఎల్‌ఏ గౌరు చరితారెడ్డి, మాజీ నంద్యాల టిడిపి అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డిని కలిసి బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రమైన పగిడ్యాల జెడ్పీపాఠశాల క్రీడామైదానంలో క్రీడాకారులు నూతన సంవత్సర వేడుకలు శ్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిన్నారి హరిచందన చేత కేక్ కట్‌చేయించి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు.

## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని కరపత్రాలు పంపిణి



**నందికొట్కూరు,జనవరి 1,ప్రభాతవార్త:** భారత రాజ్యాగాంన్ని కాపాడుకోవాలని, మత సామరస్యాన్ని కాపాడుకోవాలని కోరుతు సి.పి.ఎం.పార్టీ నాయకులు కరపత్రాలను పంపిణి చేశారు. బుధవారం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ప్రాంతంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కరపత్రాలు విస్తృతంగా పంపిణి చేశారు. ఈ సంధర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.నాగేశ్వర్‌రావు,కన్వీనర్ పక్కీర్‌సాహెబ్, టి.గోపాలక్ష్మి మాట్లాడుతు భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా వ్యవహారిస్తున్న నరేంద్రమోడీ బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలందరు కలిసి వ్యతిరేకించాలన్నారు. బిజెపి పరిపాలనలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని అలాగే పెట్రోలు,డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలపై పెనుభారాన్ని వేశారని, రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించడానికి ప్రజల ప్రధాన సమస్యలను పరిష్కారించుకోవడానికి మనమంతా సమైక్యంగా పోరాడుదామని వారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఉస్మాన్, నాగన్న, డా.బాబు,షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాక్షిగణపతిస్వామికి విశేష అభిషేకం



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి01,ప్రభాతవార్త:** లోక కల్యాణం కొసం దేవస్థానం బుదువారంనాడు ఉదయం సాక్షిగణపతిస్వామివారికి సంకటహారతి చవితిరోజులు మరియు పౌర్ణమి రోజులలో ఈ విశేష అభిషేకం మరియు పూజాదికాలు దేవస్థానం సేవగా(సర్కారిసేవగా) నిర్వహించబడు తున్నాయి.కాగా సా క్షిగణపతి స్వామివారికి పంచామృ తాలతోనూ, ఫలుఫలో దాకాలతోనూ,హరిద్రోదకం,శుద్ధజలంతో అభిషేకం నిర్వహించబడింది.తరువాత స్వామివారికి విశేషపుష్ప ర్చన,నివేదన కార్యక్రమాలు జరిపించబడ్డాయి.కాగా వైదిక సంప్రదాయాల లో గణపతి అభిషేకానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది.అదే విధంగా శ్రీశైలక్షేత్ర పరివార ఆలయాలలో సాక్షిగణపతి ఆలయానికి ఎంతో విశిష్టత ఉంది.కాగా చక్కని నల్లరాతితో మలచబడిన ఈ స్వామి ఒకచేతిలో కలం,మరోచేతిలో పుస్తకాన్ని ధరించి భక్తుల పేర్లను నమోదు చేస్తునట్లుగా దర్శనమిస్తాడు.

# అభిమానుల తాకిడితో తడిచి ముద్ద అయిన మాండ్ర స్వగృహం



**నందికొట్కూరుటౌన్, జనవరి 1, ప్రభాతవార్త :** తమ అభిమాన నాయకుడు మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్యలకు నూతన సంవత్సర వేడుకల శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చే తెదేపా అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, అన్ని శాఖల అధికారుల తాకిడితో బుధవారం నందికొట్కూరు మండలంలోని అల్లూరు గ్రామంలో ఉన్న నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి స్వగృహం అభిమానుల తాకిడితో తడిచి ముద్ద అయింది. నియోజకవర్గ కేంద్రమైన నందికొట్కూరు, పగిడ్యాల, మిడుతూరు, జూపాడుబంగ్లా, పాములపాడు, కొత్తపల్లె మండలాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు మొదలుకొని తెదేపా నాయకులు భారీ ఎత్తున రావడంతో అల్లూరులో మాండ్ర నివాసం వద్ద ఎక్కడి వాహనాలు అక్కడ నిలిచిపోయాయి. తన ఇంటికి వచ్చిన నాయకులు, కార్యకర్తలను మాండ్ర శివానందరెడ్డి, మాండ్ర ఉమాదేవి, నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, మాండ్ర సురేంద్రనాథరెడ్డిలు ఆహ్వానించారు. ప్రతి గ్రామ నాయకులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మాజీ ఎంపీపీ వీరం ప్రసాదరెడ్డి, నందికొట్కూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్లు జాకీర్‌బాష, అశోక్, నాయకులు శ్రీనివాసరెడ్డి, రజనీకుమార్ రెడ్డిలతో పాటు, రెవెన్యూ, పోలీసు, మున్సిపాలిటీ, అర్ అండ్ బి, ఇలా ప్రతి ఒక్క శాఖ అధికారులు వెళ్లి మాండ్ర, ఎమ్మెల్యే గిత్త జయసూర్యలకు శుభాకాంక్షలు తెలిపారు.



## 2025 మనకు కలిసి వస్తుంది : మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి



**నందికొట్కూరుటౌన్, జనవరి 1, ప్రభాతవార్త :** గత సంవత్సరం లాగే 2025 సంవత్సరం కూడా మనకు కలిసి వస్తుందని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి స్వగృహానికి బుధవారం ఉదయమే బైరెడ్డి అభిమానులు, తెదేపా నాయకులు భారీ ఎత్తున చేరుకున్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరినీ బైరెడ్డి పేరుపేరున పలకరిస్తూ గ్రామాల సమస్యలపై చర్చించారు. నందికొట్కూరు సప్తగిరి షరాఫ్ బజార్ అసోసియేషన్ అధ్యక్షుడు కూడవెల్లి శ్రీరాములు అధ్వర్యంలో బంగారు వర్తకం వ్యాపారులు బైరెడ్డి రాజశేఖరరెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, నటరాజ్, సుధాకర్ అచారి, ప్రసాద్, సురేష్, నారాయణగౌడ్, సురేంద్ర, జియా బాష, శశికాంత్, రవిచంద్ర, రఘురామిరెడ్డి, మోహన్, రహిమాన్, కేశవ, శ్రీరాములు, సుభాన్, రాఘవేంద్ర, బాష, తదితరులు పాల్గొన్నారు.

## వార్తకు స్పందన

**- మెడికల్ షాప్‌ను తనిఖీచేసిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్**



**ఆలూరు రూరల్, జనవరి1, ప్రభాతవార్త:** ఆలూరులోని మెడికల్ షాప్‌లను ఆదోని డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హరిహర తేజా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభాతవార్తలో ఆలూరులో మెడికల్ మాఫియా దందా పేరుతో వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు విదితమే. ఈ మేరకు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ హరిహర తేజా మెడికల్ షాప్‌లను తనిఖీ చేసి మందులను పరిశీలించడంతోపాటు జనరిక్ మెడిసిన్, లైసెన్స్ రెన్యూవల్ చేసుకున్నారా లేదా అని పరిశీలించారు. అలాగే మెడికల్ షాప్ యజమానులతో మాట్లాడుతూ డాక్టర్ల ప్రిస్కిప్షన్ లేకుండా మందులుగాని, జనరిక్ మెడిసిన్ ఇవ్వకూడదని ఆయన హెచ్చరించారు. అదే విధంగా మెడికల్‌షాప్‌ల వారు మెడికల్ ఏజెన్సీల నుండి మందులు కొనుగోలుచేసిన బిల్లులు పొంది విక్రయాలు చేసుకోవాలని ఆయన

## ఇందిరేశ్వరం గ్రామంలో పెన్షన్ల పంపిణి

**: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారం గ్రామ మైనార్టీ నాయకుడు షేక్.నబి**



**ఆత్మకూరు, జనవరి01, ప్రభాతవార్త:** శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో వృద్దులకు, వితంతులకు, వికలాంగులకు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణిచేసిన ఘనత రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వానికి దక్కిందని మైనార్టీ సీనియర్ నాయకుడు షేక్.నబి తెలిపారు. బుదవారం మండల పరిధిలోని ఇందిరేశ్వరం గ్రామంలో పెన్షన్లు పంపిణి కార్యక్రమంను చేపట్టారు. ఈ సందర్బంగా టిడిపి నాయకులు నబి మాట్లాడుతూ వాలంటీరి వ్యవస్థ లేకపోయిన సచివాలయ ఉద్యోగులు, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో తెల్లవారకముందే ప్రభుత్వ సంక్షేమ పథకాల పెన్షన్లు పంపిణి చేసిన ఘన చరిత్ర టిడిపి ప్రభుత్వానికి దక్కిందన్నారు. ప్రస్తుతం ఎంఎల్ఏ బుడ్డారాజశేఖరరెడ్డి సహకారంతో ఎన్నో గ్రామలు అభివృద్ధి బాటలో నడుస్తున్నాయని వివరించారు. రాబోయో 5 సంవత్సరాలలో రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో గ్రామాల అభివృద్ధి శ్రీశైలం నియోజక వర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డితోనే సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, విఆర్ఓ, పెన్షన్ లబ్దిదారులు, తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 50వ స్వర్ణోత్సవ సంబరాలు

**: 50 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా క్రీడలు, సంస్కృతిక కార్యక్రమాలు**



**ఆత్మకూరు, జనవరి01, ప్రభాతవార్త:** చదువుల తల్లి సరస్వతి ఆలయం తరహాలో విద్యాలయాలను అభివృద్ధి చేసుకుంటూ ఉన్నత శిఖరాలు చేరుకోని ఎన్నో విజయాలు అందుకుంటూ పుట్టిన ఊరులోనే చదువుతో పాటు క్రీడలు సంస్కృతిక కార్యక్రమాలు వివిద రంగాలలో అభివృద్ధి చెంది నేడు పూర్వపు విద్యార్థుల ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణంలో ఈనెల 4,5 తేదిలలో 50వ సిల్వర్‌జూబ్లి స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించుకునేందుకు గత నెల రోజుల నుంచి జూనియర్ కళాశాలను కొత్త హంగులతో రూపు దిద్దుతున్నారు. కళాశాల ప్రిన్సిపల్ రఘురామచారి పర్యవేక్షణలో ప్రస్తుతం కళాశాలలో విద్యను అభ్యశిస్తున్న కొందరికి సంస్కృతిక కార్యక్రమాలు, క్రీడలను నిర్వహించి విద్యా అభివృద్ధికి బాటలు వేస్తున్నారు. 1974 సంవత్సరంలో మొట్టమొదటి సారిగా జూనియర్ కళాశాలను ఏర్పాటు చేశారు. నేటికి 50 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్బంగా విదేశాలు, మహనగరాలు పట్టణాలు ఇతర గ్రామాలలో ఎందరో ప్రముఖ రాజకీయ నాయకులు సైంటిస్టులు డాక్టర్లు, ఇంజనీర్లు, అద్యాపకులు, వివిద రంగాలకు చెందిన గ్రూపు-1, గ్రూపు-2 క్యాడర్‌లలో ఉండే అధికార యంత్రాంగం ఈ కళాశాలలోనే తమ చదువులు అభ్యశించుకోవడం జరిగింది. నేడు కళాశా స్వర్ణోత్సవ వేడుకల సందర్బంగా విద్యార్థులకు ఆటలు, పాటలు, డ్యాన్సులు ఇతర సంస్కృతిక కార్యక్రమాలను విద్యార్థులకు అలరింప చేస్తున్నారు. నృత్య నాట్యంలో ఎన్నో ఆవార్డులు బహుమతులు అందుకోని నేడు పూర్వ విద్యార్థిగా తమలో దాగి ఉన్న నైపుణ్యంను ఇతరులకు చాటి చెప్పే విదంగా విద్యార్థులకు అన్ని విదాలుగా స్వచ్చంద కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్తూ ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు.



# మాజీ ఎమ్మెల్యేలను కలిసిన... వైకాపా మైనారిటీ నాయకులు

**వెల్దుర్తి, జనవరి1, ప్రభాతవార్త**

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా బుధవారం మండలంలోని రామళ్లకోట గ్రామానికి చెందిన వైకాపా మైనారిటీ నాయకులు మిట్టమీది హాఫీజ్ ఖాసింబాష, దుగ్గి శరభయ్యలు మిత్రబృందంతో కలిసి మాజీ ఎమ్మెల్యేలను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా కర్నూలు నగరంలోని మాజీ ఎమ్మెల్యే స్వగృహంలో పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవిని, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డిని, కర్నూలు మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డిని వారు మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకెలు అందించి, పూలమాలలు వేశారు. తమ అభిమాన నాయకులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తమ అభిమాన నాయకులు ఆయురారోగ్యాలతో రాబోవు రోజుల్లో ఉన్నతస్థాయికి చేరుకొని ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని తాము కోరుకున్నామన్నారు. వాసవి కన్యకపరమేశ్వరి స్వచ్చందసేవ సంస్థ ఆద్వర్యంలో కార్యక్రమాలు చేస్తాం... అపర్ణదీపిక... పట్టణంలోని రాజావీదికి చెందిన అపర్ణదీపిక పూర్వ విద్యార్థినీగా ఇంటర్ పూర్తి చేసుకోని ప్రస్తుతం వాసవకన్యకపరమేశ్వరి



స్వచ్చందసేవా సంస్థ ఆద్వర్యంలో నాట్య సంస్కృతిక కార్యక్రమాలను చేపడుతూ ఆత్మకూరు నుంచి దేశరాజదాని డిల్లీ వరకు ఎన్నో ప్రశంసలు, ప్రతిభ ఆవార్డులు అందుకున్నారు. ఈ నేపద్యంలోనే 50వ స్వర్ణోత్సవ వేడుకల సందర్బంగా విద్యార్థులకు వివిద సంస్కృతిక కార్యక్రమాలను నేర్పిస్తున్నారు. భర్త వెంకటేశ్వరావు ప్రోత్సాహంతో అపర్ణ దీపిక ఎన్న ప్రముఖ పుణ్యక్షేత్రాలలో సంస్కృతిక నాట్య కార్యక్రమాలను చేపట్టారు. ఈమెకు తిరుమల తిరుపతి దేవస్థానంలో డ్యాన్సు పోగ్రామ్, న్యూడిల్లీలో రెండు సార్లు కల్చర్ ఆవార్డు, సర్వేపల్లి రాధకృష్ణ ఆవార్డు గ్రహిత 2022 సంవత్సరంలో అనంతపురం త్యాగరాజ సంగీత కళాక్షేత్రంలో అందుకున్నారు. ప్రముఖ పేరు గాంచిన సినీ ప్రముఖ డైరెక్టర్ సంగీత విద్వాంసులు కే.వి.విశ్వనాథ్ చేతుల మీదుగా 2016లో ప్రతిభ ఆవార్డు పురస్కరం పొందారు. ప్రస్తుతం రామ్‌లక్ష్మణ్ ఫైట్ మాస్టర్లు ఆధ్వర్యంలో లక్ష్మి మొక్కల కార్యక్రమం చేపడుతున్నారు. 1999 -2000 సంవత్సరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యశించారు. మహాశివరాత్రి, ఉగాది, కార్తీక మహోత్సవాల సందర్బంగా శ్రీశైలం, ఓంకారం, మహనందితో పాటు ప్రముఖ పుణ్యక్షేత్రాలలో సంస్కృతిక నాట్య కార్యక్రమాలు నేర్పించే విదంగా కృషి చేస్తున్నారు. బాలవికాస కేంద్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. నేను చదువుకున్న కళాశాలలో విద్యార్థులకు సంస్కృతి నృత్య కార్యక్రమాలు చేపట్టడం హర్శించదగ విషయమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ రఘురామచారి, అద్యాపకులు సుజాత, కల్పన, రవికుమార్, మరికొందరికి స్వర్ణోత్సవ వేడుకల సందర్బంగా ప్రత్యేక కృజ్ఞతలు తెలియజేశారు.

## కోలాహలంగా నూతన సంవత్సర వేడుకలు

**:- టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి**



**పెద్దకడుబూరు, జనవరి 1, ప్రభాతవార్త**

2025 నూతన సంవత్సర వేడుకలు మండల కేంద్రమైన పెద్దకడుబూరులో బుధవారం కోలాహలంగా జరిగాయి. తమ అభిమాన నేతలైన టిడిపి జిల్లా అధ్యక్షులు తిక్కారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వినర్ బసలదొడ్డి ఈరన్న, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పురుషోత్తంరెడ్డి, మండల కన్వినర్ రామ్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డిల నివాసాలకు వెళ్లి ఆయా పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆయా గ్రామాల నుండి పూలమాలలు, శాలువాలు తీసుకుని డప్పు వాయిద్యాలతో భారీ సంఖ్యలో చేరుకుని తమ అభిమాన నేతలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే కొంతమంది కార్యకర్తలు గజమాలతో నాయకులను సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమపై అభిమానం చూపించే కార్యకర్తలకు ఎంత చేసినా రుణం తీర్చుకోలేమని కష్టాల్లో ఉన్నప్పుడు ప్రతి కార్యకర్తకు అండగా ఉంటామని ఈ సంవత్సరమంతా కార్యకర్తలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని కోరారు. తమకు ఇంత భారీఎత్తున శుభాకాంక్షలు తెలిపినందుకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్ఐ నిరంజన్‌రెడ్డికి ఆయా గ్రామాల కార్యకర్తలు శాలువా, పూలమాలలతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన టిడిపి, వైసిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**గోనెగండ్ల, జనవరి 1 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన గోనెగండ్ల తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి పలు రాజకీయ పార్టీల నాయకులు, యువకులు, విద్యార్థులు ఒకరినొకరు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. టీడీపీ, వైసీపీ నాయకుల గృహాలు కార్యకర్తలచే కిక్కిరిపోయాయి. తమ నాయకులు ఉన్న పట్టణాలకు కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో బయలు దేరారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఇంటి వెళ్లి టీడీపీ కార్యకర్తలు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి ఇంటి దగ్గరకు వెళ్లి గోనెగండ్ల టీడీపీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గోనెగండ్ల ఎంపీపీ నసూరుద్దీన్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు బందేనవాజ్ 2025 కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. మిఠాయిలు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ గాజులదిన్నె హానుమంతు లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వైసీపీ నాయకులు ప్రమోద్ కుమార్‌రెడ్డి, మండల వైసీపీ నాయకులు కేక్ కట్ చేయించారు. అలాగే గోనెగండ్ల సీఐ గంగాధర్‌కు సిబ్బంది ప్రజలు, నాయకులు పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలిపారు. ఆయా గ్రామాల్లో నూతన సంవత్సర శుభాకాంక్షల కార్యక్రమాల్లో మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పలు గ్రామాల ప్రజలు, యువకులు పాల్గొన్నారు.



## ప్రజలందరు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలి

**- వైకుంఠం శివప్రసాద్, జ్యోతి దంపతులు**

**ఆలూరు, జనవరి 1, ప్రభాతవార్త**



2025లో ప్రజలందరు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, జ్యోతిలు అన్నారు. బుధవారం పట్టణంలోని గెస్ట్‌హౌస్ నందు నూతన సంవత్సర వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికారులతో సందడి వాతావరణం నెలకొంది. నాయకులు, కార్యకర్తల మద్య వైకుంఠం శివప్రసాద్, జ్యోతి దంపతులు కేక్‌కట్ చేసి నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది ప్రజలందరికి మంచి జరగాలని, అందరు సంతోషంగా ఉండాలని మనస్పూర్తిగా ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ఈ ఏడాది రైతులకు మంచి పంటలు పండాలని, రైతులందరు లాభదాయకంగా ఉండాలని రైతు బాగుంటేనే దేశం, రాష్ట్రం బాగుంటుందన్నారు. నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని తెలిపారు. నియోజకవర్గంలో ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అయితే పూలదండలు, పూలబొకేలు తీసుకురావద్దని చెప్పిన వైకుంఠం శివప్రసాద్ విజ్ఞప్తి మేరకు అభిమానులందరు పుస్తకాలు, పెన్నులు తీసుకొచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్టీయు డైరీ క్యాలెండర్ అవిష్కరణ



**కర్నూలు విద్య, జనవరి 1, ప్రభాతవార్తః** కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు చేతుల మీదుగా జిల్లా అధ్యక్షులు గోకారి అధ్యక్షతన ఎస్టీయు డైరీ క్యాలెండర్ అవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎంపీ బస్తిపాటి నాగరాజు మాట్లాడుతూ ఎస్టీయు ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడుతుందని ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం అహర్నిశలు శ్రమించే సైనికుల్లాంటి కార్యకర్తలు ఎస్టీయు సొంతమన్నారు. స్వాతంత్ర్యం రాకపూర్వమే ఏర్పడి నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయవంగా వారి సమస్యల సాధన కోసం అనునిత్యం ఎస్టీయు పోరాడుతుందని కొనియాడారు. డైరీలో పొందుపరిచిన అంశాలు ఉద్యోగస్తులకు, ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్ గోకారి, ప్రధాన కార్యదర్శి టికే జనార్థన్, రాష్ట్ర పూర్వ ప్రధాన కార్యదర్శి హెచ్ తిమ్మన్న, సీనియర్ నాయకులు హనుమంతరెడ్డి, సుబ్బరాయుడు, గోవిందనాయక్, వెంకటరాముడు, ఉశేన్‌మియా, ముర్తుజావలి, ఇస్మాయిల్, సాహెబ్, శేఖర్, ధనుంజయ, ఎల్లా నాగరాజు, బాలకృష్ణ, రామాంజనేయులు, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరంలో ప్రజలందరికి మేలు జరగాలి..!

**- టిడిపి మాజీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమ్మ**



**ఆదోని, జనవరి 1, ప్రభాతవార్త :** 2025నూతన సంవత్సరంలో ప్రజలందరికి మేలు జరగాలని టిడిపి మాజీ ఇంచార్జ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ కోరుకున్నారు. బుధవారం గుడిసె ఆది కృష్ణమ్మ నివాసంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుడిసె ఆది కృష్ణమ్మ మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో ప్రతిఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజలందరికి ఆయురారోగ్యాలతో ప్రసాదించాలని ఆ భగవంతుడుని ప్రార్థించారు. అలాగే సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్‌ల ఆద్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది వర్షాలు బాగా పడి పంటలు బాగా పండి రైతులు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెదేపా

## రైతు బాంధవుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి

**- ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**



**చిప్పగిరి, జనవరి 1, ప్రభాతవార్త**

రైతు బాంధవుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రమైన చిప్పగిరిలో ఎమ్మెల్యే నివాస గృహంలో నూతన సంవత్సర వేడుకలను నియోజకవర్గంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల మద్య అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఆలూరు నియోజకవర్గంలో ఆరు మండలాల నుండి వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విరుపాక్షి కార్యకర్తలతో మాట్లాడుతూ రాబోయే రోజులు మంచి రోజులని ప్రతిఒక్కరూ అధైర్య పడకుండ ధైర్యంగా వైసిపి పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను పక్కనపెట్టి రాష్ట్ర ప్రజలను మోసం చేసిందని ఎమ్మెల్యే ఆరోపించారు. దీంతో కూటమి ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురవుతుందన్నారు. వైసిపి పార్టీ అభివృద్ధి కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీలో కచ్చితంగా గుర్తింపు ఉంటుందని పేర్కొన్నారు. ఆలూరులో నిరంతరం వైసిపి జెండా ఎగురవేయడమే మన అందరి కర్తవ్యమన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి మండల కన్వినర్ దేగులపాడు జూటూరు మారయ్య, ఎమ్మెల్యే సోదరులు శ్రీరాములు, వెంకటేశులు, తనయుడు చంద్ర, అఖిలపక్ష పార్టీ ప్రజాసంఘాల నాయకులు, పాత్రికేయ సంఘాల నాయకులు, పెద్దఎత్తున తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

# బిఎస్ఎన్ఎల్‌లో నూతన సంవత్సర వినూత్న అఫర్లు మరియు సర్వీసులు

**: టెలికం మేనేజర్ జి రమేష్**



**కర్నూలు మున్సిపల్, జనవరి 1, ప్రభాతవార్తః** భారత ప్రభుత్వరంగ టెలికం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బిఎస్ఎన్ఎల్) నూతన సంవత్సరం సందర్భంగా వినూత్న అఫర్లు మరియు సర్వీసులను వినియోగదారులకు అందజేస్తుందని కర్నూలు జిల్లా టెలికం జనరల్ మేనేజర్ జి రమేష్ తెలిపారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా వినియోగదారులకు, ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న 210 ఓఎల్ఈటిలతో సుమారు 16,400 భారత్ ఫైబర్ (ఎఫ్‌టిటిహెచ్) కస్టమర్లకు జిల్లా వ్యాప్తంగా ఉన్న వినియోగదారులందరికి నాణ్యమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. త్వరలోనే మిషన్ 20కే నినాదంతో మా టెలికం ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రొవైడర్స్ బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులు సమిష్టి కృషితో 20 వేలకు ఎఫ్‌టిటిహెచ్ కనెక్షన్లను అతిత్వరలోనే వినియోగదారులకు ఇస్తామని తెలిపారు. వినియోగదారులందరు తమ పాత సిమ్‌కార్డులను 4జి సిమ్‌లోకి అప్‌గ్రేడ్ చేసుకొని డికేవైసి చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కొత్తగా భారత్ ఫైబర్ త్రైమాసికం మరియు అర్ధసంవత్సరం బ్రాడ్‌బ్యాండ్ ప్లాన్‌లను ప్రవేశపెట్టామని తెలిపారు అతిత్వరలో అతితక్కువ ధరలకే అత్యధిక స్పీడ్ మరియు ఓటీటీ సర్వీసులను అందించడానికి బిఎస్ఎన్ఎల్ సరికొత్త ప్లాన్ ఫైబర్ బేసిక్ ఓటీటీ ప్రవేశపెట్టింది. కేవలం రూ.599లకే 75 ఎంబిపిఎస్ స్పీడ్‌తో 4 వేల జిబి వరకు మరియు ఉచితంగా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సూపర్ ప్లాన్ ఓటిపి సర్వీసులను ఇస్తున్నామని తెలిపారు. మనసున్న దాతలకు బిఎస్ఎన్ఎల్ కొత్తస్కీమ్ "విద్యా మిత్రం": సమాజంలోని మనసున్న దాతలు విద్యార్థులకు లేదా ఇతర అర్హులకు వ్యక్తిగతంగా సంస్థగా గానీ విరాళాలు ఇవ్వదలిచిన వారికి బిఎస్ఎన్ఎల్ "విద్యా మిత్రం" అనే కొత్తస్కీమ్‌ను ప్రవేశపెట్టింది. నేటి తరంలో ఇంటర్నెట్ లేని సమాజం ఊహించలేనిది. నిత్యావసరాలు కూడు, గూడు, గుడ్డ మరియు "ఇంటర్నెట్ డేటా" అవసరమైన ఈరోజుల్లో ప్రతి విద్యార్థికి స్కూల్స్‌కు, కళాశాలలకు హాస్టల్స్ మరియు అవసరమున్న ఇతరులకు ఇంటర్నెట్ సేవలు విరాళంగా ఇవ్వదలిచిన వారు ఈ విద్యా మిత్రం స్కీమ్‌ను ఉపయోగించాల్సిందిగా కోరారు. ఈకార్యక్రమంలో డిప్యూటి జనరల్ మేనేజర్ కె రాజేశ్వర్‌రావు, ఐఎఫ్ఏ డి శ్రీలత, ఏజిఎం అపరేషన్ పి శ్రీనివాసరావు, ఏజిఎం అడ్మిన్ వి శ్రీనునాయక్, ఏజిఎం డోన్ జి నారాయణస్వామి, ఏజిఎం మొబైల్ ఇన్సలేషన్ ఎన్ చంద్రశేఖర్, ఏజిఎం ట్రాన్స్మిసేషన్ జి మురళీకృష్ణ, ఏజిఎం ప్లానింగ్ వి జాన్సన్ సబ్‌డివిజనల్ ఇంజనీర్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.